చేగువేరాకు ఘన నివాళులు

విశాలాంధ్ర - మైదుకూరు : సామ్రాజ్య వాదానికి, పెట్టుబడిదారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన చేగువేరా యువతకు స్ఫూర్తిదాయకమని చేగువేరా 56 వర్ధంతి సందర్భంగా రాయలసీమ విద్యార్థి యువజన సంఘం(ఆర్ఎస్ వైఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం మైదుకూరు పట్టణంలోని స్థానిక ప్రగతి జూనియర్ కళాశాలలో చేగువేరా చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ క్యూబాలో జన్మించిన చేగువేరా కేవలం తన దేశానికే కాకుండా అనేక దేశాలలో పర్యటించి, పెట్టుబడిదారీ వ్యవస్థపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించారన్నారు. వంద పండ్లను ఒక్కడే దాచుకోవడం క్యాపిటలిజం ఉన్నదాంట్లో అందరూ పంచుకోవడం కమ్యూనిజం అని చెప్పిన చేగువేరా మాటలు ప్రజా ఆకాంక్షలకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఆర్ఎస్ వైఎఫ్ పట్టణ నాయకులు వినయ్,గంగాధర్, ప్రవీణ్,బాబ్జీ,శరణ్య, నాగలక్ష్మి,కీర్తన కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచ విప్లవకారుడు చేగువేరా 56వ వర్ధంతి

విశాలాంధ్ర రామాపురం : ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్ యు ఆధ్వర్యంలో చేగువేరా 56వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. సోమవారం నాడు అన్నమయ్య జిల్లా రామాపురం మండలం డాక్టర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న మాట్లాడుతూ.. చేగువేరా విద్యార్థి దశ నుంచి విప్లవభావాలకు ఆకర్షితుడి ప్రపంచ విప్లవకారులలో ప్రముకడుగా నిలిచాడని తెలిపారు.లాటిన్ అమెరికా దేశాలలోని బొగ్గుగని కార్మికుల దీనవస్తుదు అక్కడి పేద ప్రజలకు అభ్యున్నతాకి ఉద్యమిం చాడని అమెరికావంటి సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటా లు నిర్వహించి అమెరికా ఎదురెల్లి ప్రాణాలర్పించిన వీరయోధుడు చేగువేరా అని ఆయన ధైర్య సహసలను ప్రసంచిచాడు.చేగువేరా నేటి ప్రపంచంలోని యువతకు ఆదర్శంగా స్ఫూర్తిగా నిలిచాడని,ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పిడియస్ యు నాయకులు రామచంద్ర,రామరాజు,నరేంద్ర, మునిస్వామి, బాలరాజు పాల్గొన్నారు.

అడవి పందులు తెచ్చిన అనర్థం
ఆటోను ఢీకొన్న పందులు-బోల్తా పడి ముగ్గురికి తీవ్ర గాయాలు..

విశాలాంధ్ర-మదనపల్లి : అడవి పందులు ఆటోను ఢీకొనడంతో బోల్తాపడి ముగ్గు రు గాయపడ్డ సంఘటన సోమవారం బి.కొత్త కోట మండలంలో చోటుచేసుకుంది. ఘటనపై బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. అన్నమయ్య జిల్లా తంబాలపల్లి నియోజకవర్గం లోని ములకలచెరువు మండలం, మద్దినాయునిపల్లి పంచాయతీ, దాసి రెడ్డి గారి పల్లికి చెందిన శ్రీరాములు కుమారుడు కే జనార్ధన్ 26 సొంత పనిమీద కర్ణాటకకు ఆటోలో వెళు తుండగా మార్గమధ్యంలోని బి కొత్తకోట మండలం శంకరాపురములో ఇద్దరు మహిళలు కర్ణాటకకు వెళ్ళేందుకు ఆటో ఎక్కారు. ముగ్గురు చింతామణికి వెళు తుండగా శంకరాపురం మొరవపల్లి వద్ద అడవి పందులు ఆటోకు అడ్డొచ్చి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటో బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న ఆటో యజమాని మరియు డ్రైవర్ జనార్ధన్ తో పాటు ఇద్దరు మహిళలు తీవ్రంగా గాయపడ్డారు గాయపడ్డ వారిని స్థానికులు బికొత్తకోట ప్రభుత్వాసుపత్రికి తరలించి జనార్ధన్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు వెంటనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి 108 వాహనంలో తరలించగా డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించడంతో కోలుకుంటున్నాడు.

అగదూరులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-తొండూరు: తొండూరు మండలం అగదూరు గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీఓ విష్ణు, సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి ముంతాజ్‌ల ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు కూడా ఖరీదైన వైద్యం అందించాలన్నదే జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు ఏడు రకాల వైద్యసేవలు అందిస్తారన్నారు. ఇంటి వద్దకే వచ్చి వైద్యసేవలు అందించి ఉచితంగా మందులు అందజేయడం గొప్ప విషయమన్నారు. శిబిరంలో 400 మందికి వైద్యపరీక్షలు, 31 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు హిమబిందు, సుకన్య, అరీఫుల్లా, విలేజ్ హెల్త్‌క్లినిక్ సీహెచ్ఓ నందీశ్వర్‌రెడ్డి, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు, అంగన్‌వాడి కార్యకర్తలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు..ఒకరు మృతి

విశాలాంధ్ర -వల్లూరు : కడప తాడిపత్రి జాతీయ రహదారి తోల గంగన్నపల్లి గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. సోమవారం కడప నుండి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని కరుణానిధి అనాధాశ్రమం ఉన్నటువంటి ఇద్దరు విద్యార్థులు తొల గంగన్నపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని ఆపి ఎక్కారు వీరు గంగాయపల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నారు.వల్లూరు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో కింద పడడంతో చెన్నై నుంచి తాడిపత్రి కి వెళ్తున్న లారీ కిందపడిన వ్యక్తులపై ఎక్కడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఎర్రగుంట్లకు చెందిన మధుసూదన్ రెడ్డి 28 మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. స్థానికులు 108 ద్వారా క్షతగాత్రులను కడప రిమ్స్ తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేశారు.

తయ్యూబ్ కాలేజీ భూములు అన్యాక్రాంతం నిజమా కాదా: టీడీపీ

విశాలాంధ్ర-చెన్నూరు : ముస్లిం మైనార్టీలకు చెందిన తయ్యూబ్ కాలేజీ భూములు అన్యాక్రాంతం కావడం నిజమా కాదా అని తెలుగు దేశం పార్టీ చెన్నూరు మండల మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరులోని విలేకరుల సమావేశంలో మైనార్టీ నేతలు షబ్బీర్ హుసేన్, ఖాజాహుసేన్, మన్సూరు అక్బర్‌లు మాట్లాడుతూ మైనార్టీలకు చెందిన భూములు మైనార్టీల అభివృద్ధి కోసం అమ్మాలనడం ఎంతవరకు సబబని తయ్యూబ్ కాలేజీ భూముల విషయంలో గోల్‌మాల్ జరగడం నిజమా కాదా అని వారు ప్రశ్నించారు. మా నాయకుడు పుత్తా నరసింహారెడ్డి చేసిన ఆరోపణలపై ఓ మైనార్టీ నాయకుడు చెప్పిన సమాధానాన్ని వారు తప్పు పట్టారు. మా నాయకుడు ఇచ్చిన సవాల్‌కు మీరు సిద్దమేన కడప సెవెన్‌రోడ్స్ దగ్గరకు మేము వచ్చేందుకు సిద్దంగ ఉన్నాము. ఏ రోజో మీరు చెప్పండి మేము వస్తామని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు కల్లూరు విజయభాస్కర్‌రెడ్డి, కడప మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇందిరెడ్డి శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, గౌసపీర్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

నరసింగుపల్లి గ్రామంలో స్మశాన వాటికను ఏర్పాటు చేయాలి

కలెక్టరేట్ ఎదుట ధర్నా: సీపీఐ మద్దతు

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లా పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని నరసింగపల్లి పొలంలో సర్వేనెంబర్ 443 నందు 1:80 సెంట్ల స్థలాన్ని 1981 సంవత్సరంలో స్మశాన వాటికకు కేటాయించినారు. అప్పటినుండి ఆ గ్రామ ప్రజలు చనిపోతే అంత్యక్రియలు చేసుకునేవారు కానీ మూడు సంవత్సరాల క్రితం నుండి ఆ గ్రామానికి చెందిన జక్కల బాలకృష్ణ అలియాస్ గురయ్య ప్రస్తుతం బి కోడూరు మండలంలో విఆర్ఓ పనిచేస్తున్నారని ఆయన తన తల్లి పేరుతో టీకేటీ పట్టా ఉందని ఈ భూమి మాది అని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తక్షణమే వారిపై చర్యలు తీసుకొని మా స్మశాన వాటికకు కంచ వేయాలని అనేకమార్లు రెవిన్యూ అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన ఉపయోగం లేకపోవడంతో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మద్దతుతో సోమవారం కడప కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్‌కి స్పందన కార్యక్రమంలో వనితి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ కనీసం మనిషి చనిపోతే పూడ్చుకోవడానికి స్మశాన వాటిక సైతం ఆక్రమించుకొని నకిలీ పట్టాలు సృష్టించి ఆన్లైన్లో ఎక్కించుకుంటే రెవిన్యూ అధికారులు ఏం చేస్తున్నారని ఇప్పటికే సదరు విఆర్ఓ వారి కుటుంబ సభ్యుల పేరుతో దాదాపు 70 ఎకరాల భూమిని పొంది ఉన్నారని అవి సరిపోలేదని మనుషులను పూడ్చే చేసి స్మశానాన్ని పట్టాలు చేయడం అన్యాయం అన్నారు. ఈ విషయంపై ఆ గ్రామ ప్రజలు బద్వేలు శాసనమండలి సభ్యులుగారి దృష్టికి తీసుకుపోగా ఆయన ఆ పట్టాను రద్దుచేసి స్మశానానికి కేటాయించాలని అధికారులు చెప్పిన దిక్కు లేదని కంచె చేను మేస్తే కాచేవాడు ఎవరని రెవిన్యూ అధికారులే వారి సిబ్బందికి సహకరించటంతో ఆ గ్రామ దళితులకు స్మశానం లేకుండా పోయింది. నాలుగు రోజుల క్రితం ఆ గ్రామంలో ఒక మనిషి చనిపోతే అంత్యక్రియలు చేయడానికి స్మశానం దగ్గరికి వెళ్ళగా సదరు విఆర్వో బంధువులు ఆ ప్రజలపై దాడులు చేశారని సమస్య ఇంత జటిలంగా ఉన్నప్పటికీ రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం చేయడం ఏమాత్రం సమంజసం కాదని నరసింగపల్లి గ్రామ ప్రజల స్మశాన వాటిక స్థలం పరిష్కారం చేయకపోతే కడప కలెక్టర్ కార్యాలయం ముందు దీక్షలకు పోతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీర శేఖర్, జిల్లా సమితి సభ్యులు రవికుమార్, మస్తాన్,బాలు, నరసింగపల్లి గ్రామ ప్రజలు చెన్నయ్య, జానయ్య, రత్నాకర్, వెంగయ్య, జయరామయ్య తదితరులు పాల్గొన్నారు.

తిరుమలరాజుపేటలో బికెఎంయు భూ పోరాటం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం పెనగలూరు మండలంలోని తిరుమల రాజుపేటలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన భూ పోరాటానికి విప్లవ సారధులుగా బికేఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆర్ వెంకట్రావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ వ్యవసాయ బంజరు భూముల్లో బికేఎంయు జెండాలు నాటి పేద ప్రజలకు పంచుతామని రెవి న్యూ యంత్రాంగాన్ని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం పట్ల నిర్లక్ష్యం తగద న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోనేరు రంగారావు కమిటీ సిఫారసు ప్రకారం ప్రతి దళిత గిరిజన కుటుంబాలకు మూడు ఎకరాలు చొప్పున మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బంజర భూములను, దళితుల భూములను, ఆక్రమించుకున్న అగ్రవర్ణాలపై కఠిన చర్యలు తీసుకొని ఆ భూములను రెవిన్యూ అధికారులు స్వాధీనం చేసుకుని వ్యవసాయ కార్మిక సంఘంలోని నిరుపేదలకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. ఎపి బికెఎంయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి సుబ్రమణ్యం, బికేయంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తోపు కిష్టప్ప, శంకరయ్య, నరసింహులు, కిష్టయ్య, పెంచలయ్య, హరిబాబు తదితరులు బికెఎంయు జెండాలు పట్టుకుని భూ పోరాట కార్యక్రమంలో పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుకు ఒక ఆధారమైన నిరూపించారా : టీడిపి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: స్కిల్ డెవలప్మెంట్ కేసులో అక్రమంగా చంద్రబాబు నాయుడు ను అరెస్టు చేశారు గాని ఇప్పటికీ అదికారులు గాని, అరాచక సైకోలు గాని ఒక్క ఆధారం నిరూపించలేక పోయారని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.టిడిపి కార్యాలయం వద్ద ఇంచార్జీ కస్తూరి అద్వర్యంలో చేపట్టిన నిరాహారదీక్షలు సోమవారానికి 27 వ రోజుకు చేరుకున్నాయి.టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ అవినీతి చేయని చంద్రబాబునాయుడు ను అరాచక ప్రభుత్వం కక్ష పూరితంగానే అవినీతి మరక అంటించారని విమర్శించారు.రూ,371 కోట్లు దారి మళ్లించారని చెబుతున్నారేగాని అ డబ్బులు అసలు ఎక్కడికి వెళ్లాయో నిరూపించ లేదని విమర్శించారు.టిడిపి నాయకులు పులెల రమేష్ బాబు, కమతం నాగరాజు, హస్తి చంద్రశేఖర్ రాజు,యర్రగుండ్ల జయప్రకాష్, మద్దిన గిరినాయుడు, పెరుగు కృష్ణయ్యనాయుడు,బాలు ఇందిరమ్మ, సయ్యద్ మెహతాజ్ బేగం, దుద్యాల అనితదీప్తి, కొమ్మా శివ, పోకల మణి, రామచంద్రనాయుడు, నాగినేని వెంకటరమణ, రహీమ్, కొమరాల రాజశేఖర్, గుర్రంపాటి మణి, పుల్లంపేట మండలంలోని టి.కమ్మపల్లి గ్రామానికి చెందిన మహిళలు పెద్ద ఎత్తున రిలేనిరాహార దీక్షల్లో కూర్చున్నారు.

ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కావాలంటే పవన్ సీఎం కావాలి

విశాలాంధ్ర - రాజంపేట: ఉద్యోగ ఉపాధి అవకాశాలు కావాలంటే పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని రాజంపేట నియోజకవర్గ జనసేన యువ నాయకుడు అతిగా దినేష్ పేర్కొన్నారు. ఉమ్మడి కడప జిల్లా రాజంపేట పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం యువగర్జన సంఘీభావ దీక్షను నిర్వహించారు. రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ మలిశెట్టి వెంకట రమణ ఆదేశాల మేరకు జనసేన యువనాయకుడు పోలిశెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన యువగర్జన దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు వీర మహిళలతో ఒక్కరోజు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా అతికార దినేష్ మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలోని యువతి యువకులు ఉపాధి ఉద్యోగాలు అవకాశాలు లేక ఇతర రాష్ట్రాలకు, గల్ఫ్ దేశాలకు వలసలుగా వెళ్ళిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వారిని ఆదుకునేందుకు పవన్ కళ్యాణ్ కృత నిశ్చయంతో ఉన్నారని ఆయనకు అవకాశం ఇస్తే రాబోయే ఎన్నికల్లో టిడిపి తో కలిసి రాష్ట్రంలో అధికారం చేపట్టి వారిని ఆదుకుంటామని స్పష్టం చేశారు.జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కు అవకాశం ఇస్తే యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జనసేన రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య ,జనసేన నాయకులు భాస్కర్ పంతులు ,కోలాటం హరి, నాగార్జున,ఓబులేష్,రామ శ్రీనివాస్,గోపి, వెంకటయ్య, ఆచారి, చౌడయ్య, వెంకటేష్, గోపాల్ జనసేన వీర మహిళలు జాడ్డ శిరీష, మాధవి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు, అధిక లాభాలు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రైతులందరూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు అధిక ఆదాయం వస్తుందని ఒంటిమిట్ట మండల ఎంపీపీ చిన్నక్క అన్నారు. ఆమె సోమవారం విశాలాంధ్రతో మాట్లాడుతూ సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పంటలతో బాగా నాణ్యంగా ఉంటాయని భూమి సారవంతం అవుతుందని తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందచ్చని ఆమె అన్నారు. సేంద్రియ ఎరువులు వాడడం ద్వారా భూమి సారవంతం అవుతుందని మొక్కలకు వ్యాధినిరో ధక శక్తి పెంపుతున్నారు. భూమిలో రసాయన బదులు ప్రకృతి వ్యవసాయమైన జీవామృతాలు వాడినట్లయితే భూమి సారవంతం అవుతుందని ఆమె తెలిపారు. మన దేశ వారి ఆవులతో మలమూత్రలతో భూమిని సారవంతం చేసుకోవచ్చని ఆమె తెలిపారు. పకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు అధిక పోషిక విలువలతో కూడిన మార్కెట్లో మంచి గిట్టుబాటు ధర ఉంటుందని ఆమె తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పంటలకు పెట్టే ఖర్చు తక్కువ ఉంటుందని పలు రకాలైన పంటల ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు పంట పెట్టే ముందర భూమిని లోతుగా దున్నుకోవాలని దుక్కిలో జీవం మతం చదవడం ద్వారా భూమి సారవంతరమైన పాటు పలు రకాల వానపాములు పెరుగుతాయని ఆమె తెలిపారు. పంటలలో లింగాకర్షణ బుట్టలు పెట్టడం ద్వారా పంటలను ఆశించే దోమలబారి నుండి పైరు రక్షించుకోవచ్చని ఆమె తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరు పకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా వ్యవసాయం చేయడం ద్వారా వ్యవసాయం చేస్తే వారి కుటుంబము ఆర్థికంగానూ ఎదుగుదలై పదిమందికి జీవనోపాధిని చూపిస్తుందని ఆమె తెలిపారు.

పీఈటీల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

విశాలాంధ్ర-వేంపల్లె: ప్లస్-2 పాఠశాలల్లో పనిచేస్తున్న పీఈటీ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజ పిలుపునిచ్చారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని బాలికల విద్యను మెరుగుపరచడానికి నూతనంగా ప్రవేశపెట్టిన ప్లస్ టు పాఠశాలల్లోని పీఈటీ ఉపాధ్యాయులకు రెగ్యులర్ పదోన్నతి కల్పించి ఇంక్రిమెంటు మంజూరు చేయాలన్నారు. దేశ విద్యా విధానానికి నష్టాన్ని చేకూర్చే జాతీయ విద్యా విధానాన్ని ఎంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ హక్కులను కాపాడే పాత పెన్షన్ పునరుద్ధరించాలని కోరారు. కార్పోరేట్లకు లాభం చేకూర్చే ప్రైవేటీకరణకు దారి తీసే విద్య మొత్తం వ్యాపారమయం చేసే జాతీయ విదాయ విధానం వల్ల తీవ్ర నష్టం వస్తుందని, భవిష్యత్‌లో కార్పోరేట్లకు లాభాలు చేకూరే జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల హక్కుగా ఉన్న పెన్షన్‌ని బిక్షగా మార్చి నేడు నూతన పింఛన్ విధానాన్ని తీసుకొచ్చి ఉద్యోగుల హక్కులను కాలరాసే విధానాన్ని రద్దు చేయాల్సిందేనన్నారు. పింఛన్లకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రకరకాల పేర్లు పెట్టినా పాత పింఛన్ విధానానికి సాటిరావన్నారు. గత ఆరేళ్లుగా ఈ ప్రభుత్వాలు పర్మినెంటు ఉద్యోగులు పూర్తి చేయలేదని, కావున వెంటనే కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ మొత్తాన్ని పర్మినెంటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చెరుకూరు శ్రీనివాసులు, నాయకులు వన్నూరు బాషా, ప్రసాద్ పాల్గొన్నారు.

కన్నా మృతికి టీడీపీ అభ్యర్థి నివాళులు

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : పోరుమామిళ్ళ మండలం గిరి నగర్ కాలనీ 7వ వార్డులో ఉన్నటువంటి జల్లి వెంకట స్వామి పెద్ద కుమారుడు అయినటు వంటి వెంకటగిరి (కన్నా) మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే బద్వేల్ నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బొజ్జా రోశన్న వారి కుటుంబాన్ని సందర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. మృతుని కుటుంబీకులకు ఓదార్చారు.

గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్దోటం గ్రంథాలయాన్ని సోమవారం మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య ఆకస్మికంగా తనికి చేశారు. అనంతరం గ్రంథాలయాల్లోని వివిధ రకాల పుస్తకాలను దినపత్రికలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఖాళీ సమయంలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు పుస్తకాలను చదవడం అలవర్చుకోవాలన్నారు. గ్రంథాల యంలో 16 వేల రకాల పుస్తకాలు అందుబాటులోఉన్నాయన్నారు. గ్రంథాల యం పరి శుభ్రంగా ఉందని ప్రతి ఒక్కరు ఇలాగే శుభ్రతను పాటిస్తే ఎటువంటి రోగాలు కూడా దరిచేరవ నీ గ్రంథాలయ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు.

టీడీపీలో 50 మంది యువకుల చేరిక

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుడం రెడ్డి బాబు ఆధ్వర్యంలో కడప నగరానికి చెందిన 50 మంది యువకులు తెలుగుదేశం తీర్థం పుచ్చుకు న్నారు. టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాస రెడ్డి, టిడిపి కడప ఇంచార్జి ఆర్.మాధవి రెడ్డి లు వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు . ఆంధ్ర ప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుడం రెడ్డి బాబు ను కలిసేందుకు ఆయన స్వగృహానికి శ్రీనివాసరెడ్డి, మాధవి లు సోమవారం విచ్చేశారు.యువత పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి వారికి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారి దృష్టికి రెడ్డి బాబు బీసీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తీసుకువచ్చారు. బీసీ కార్పొరేషన్ ను మరింత బలోపేతం చేసి నిధులు కేటాయించాల్సిన అవసరం ఉందన్నారు. బీసీలలోని కులాలను విభజించి వేరువేరుగా ఫెడరేషన్లు ఏర్పాటు చేయడంతో అవి నిధులు లేక మరింత బలహీనపడ్డాయని వారి దృష్టికి తీసుకువచ్చారు. విద్యుత్ బిల్లులు అధికంగా రావడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అవస్థలు పడుతున్నారని చెప్పారు. అంతేకాకుండా కార్పొరేషన్, మున్సిపాలిటీలు, పంచాయతీల పరిధిలో పన్నులు అధికంగా వేస్తున్నారని తెలిపారు. బహుజనులకు న్యాయం చేసి వారి పక్షాన నిలబడే వారికే తాము ఓటు వేస్తామని ఆయన తేల్చి చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తప్పకుండా బీసీల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తామని తెదేపా అధినేత చంద్ర బాబు దృష్టికి ఈ సమస్యలను తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.బహుజన సంక్షేమ సంఘానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. తాను బీసీ పక్షాన పోరాడుతానని ఏ పార్టీ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీలకు అండగా ఉంటే వారికే తామ మద్దతిస్తామని వివరించారు. అయితే రెడ్డి బాబు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకోలేదు. నగరానికి చెందిన సుమారు 50 మందికి పైగా యువకులను తెలుగుదేశం పార్టీలో చేర్పిం చారు. నగరానికి చెందిన వీర భాస్కర్, చిన్న రెడ్డి బాబు,మణికుమార్, షేక్ ఖాదర్ బాషా,చలపతి, చెన్నారెడ్డి, రమేష్, మనోహర్ ,అస్లాం, కమల్ సిరాజ్ తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి బాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ కార్యదర్శి సంకర నాగేశ్వరరావు, వాల్మీకి సంఘం నాయకులు వెంకటనారాయణ, బీసీ నాయకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆక్రమిత స్థలాలపై జెసికి ఫిర్యాదు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలో ఆక్రమిత ప్రభుత్వ స్థలాల ఆక్రమణపై జెసికి ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్‌పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆయన మేట్లాడుతూ ఆ మేరకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో ఆక్రమణల గురించి పూర్తి సాక్ష్యాధారలతో జెసికి వినతిపత్రంలో వివరించానన్నారు. పట్టణ పరిధిలో కాల్వలు, తోపులు, బంజరు భూములు, పోరంబోకు ఇలా ఖాళీగా కనిపించిన జాగాలను కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు దర్జాగా ఆక్రమించి వాటికి రిజిస్ట్రేషన్ నంబర్లను వేసి అమాయకులకు విక్రయించి వచ్చిన సొమ్ముతో జేబులు నింపుకున్నారన్నారు. ఎక్కువగా రంగనాథస్వామి ఆలయం, నారాయణ కళాశాల సమీపంలోని తోపు ఆక్రమణకు గురైందన్నారు. గృహ నిర్మాణాలను కూడా పూర్తిచేసి వాటిని అభంశుభం తెలియని అమాయకులకు విక్రయించారన్నారు. మున్సిపల్ అధికారులు కూడా గృహ నిర్మాణాలకు అడ్డగోలుగా అనుమతులు కూడా మంజూరు చేశారన్నారు. మున్సిపల్ అధికారుల చేతులు తడపటంతో రియల్ ఎస్టేట్ వ్యాపారుల పంట పండిందన్నారు. లేఔట్‌లో అక్రమంగా భవంతులు చేపట్టిన వారి ఇళ్ల వద్దకు వెళ్లి పనులు నిలిపివేయాలని అధికారుల ఆదేశాలు ఇవ్వలేదన్నారు. అదే అమాయకులు ఇళ్లు నిర్మించుకుంటే సవాలక్షా నిబంధనలు, షరతులు విధిస్తారన్నారు. ఈ విషయాలన్నీ ఇక్కడి స్థానిక అధికారులకు వివరించినా వారిలో ఉలుకు పలుకులేదన్నారు. ఆక్రమణదారులు అధికారులకు వత్తాసు పలుకుతుండటంతో అన్యాయం జరుగుతోందన్నారు. ఆక్రమణలకు సంబంధించిన పూర్తి వివరాలను సాక్ష్యాధారాలతో జెసికి వివరించామని, అందుకు జెసి సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి: ఎంపీ అవినాష్‌రెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి స్పష్టంచేశారు. పులివెందుల మండలం అచ్చవెల్లి సమీపంలోని శ్రీవారి ఆలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన వినతులను ఆయన స్వీకరించారు. అలాగే గ్రామంలో సమస్యల గురించి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందజేయడమే సీఎం ధ్యేయమన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ పాదయాత్ర

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవాలయం వరకు పాదయాత్ర గా 50మందికి పైగా వెళ్లి 101 టెంకాయలు కొట్టే కార్యక్రమానికి పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి(వాసు), కడప ఇంఛార్జి మాధవిరెడ్డి, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిలు హరిప్రసాద్, గోవర్ధన్ రెడ్డి, నగర అధ్యక్షులు శివకొండారెడ్డి, మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, టీడీపీ రాష్ట్ర, జిల్లా నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి... యాటగిరి రాంప్రసాద్ చేపట్టిన పాదయాత్రకు సంఘీభావం తెలిపి ప్రారంభించారు. పాదయాత్ర కొనసాగుతుండగా మార్గ మధ్యంలో పొలిట్ బ్యూరో సభ్యులు, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లు రవీంద్ర, పరిటాల శ్రీరామ్ ఫోన్ చేసి సంఘీభావం తెలిపారు. రామాంజనేయ పురంలో టీడీపీ సీనియర్ నాయకులు క్రిష్ణమూర్తి, ఎన్ఆర్ఐ సెల్ నాయకులు రంతుల్లా, భాకరపేటలో టీడీపీ నాయకులు పూలమాల వేసి సంఘీభావం తెలిపారు. అలాగే రాష్ట్ర, జిల్లా నాయకులతో పాటు దారి పొడవునా పార్టీ అభిమానులు, సానుభూతి పరులు సంఘీభావం తెలిపారు. సాయంత్రం 5.30గంటలకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి దేవాలయానికి చేరుకొని పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు. పాదయాత్రలో ఆవుల వెంకటేష్, వర్దిబోయిన రాము, రమణ పోలి శివ, పోలి సాయి, కొమ్మలపాటి సుబ్బారాయుడు, రామచంద్రయ్య, జగదీష్, లోకేష్, శ్రీను, చంద్రయ్య, నాగేటి సుబ్బరాయుడు, బోలా గణేష్, క్రాంతి కుమార్, చిన్నప్ప, సుబ్బరాయుడు, వెంకటేష్, బాషా, జిలానీ, శివ, సుబ్బయ్య, నారాయణ, కిరణ్, కుమార్ పాల్గొన్నారు.

నేతల కనుసన్నల్లోనే క్రికెట్ బెట్టింగులు : టీడీపీ



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే క్రికెట్ బెట్టింగులు జరుగుతున్నాయని టీడీపీ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు కు సిరిపురం అనే పేరు పోయి క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా ప్రొద్దుటూరును మార్చిన ఘనత అధికార పార్టీ నేతలదే అన్నారు. ప్రొద్దుటూరులో క్రికెట్ బెట్టింగ్, గుట్కా, మట్కా, ఇసుకమాఫి యా, ల్యాండ్ మాఫియాకు అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే జరుగు తున్నాయన్నారు. అసాంఘీక కార్యకలాపాలవల్ల కొన్ని కోట్లు గడిస్తున్నా రని ఆరోపించారు. క్రికెట్ బెట్టింగ్‌లలో ముస్లింలు మాత్రమే ఉన్నారా ఇతరులు లేరా అని ప్రశ్నించారు. పోలీసులు సైతం కేవలం ముస్లింలను మాత్రమే ఎస్పీ వద్దకు పిలవడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఏదిఏమైనప్పటికి అధికార పార్టీ నేతనే అసాంఘీక కార్యక్రమాలు చేస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జబీవుల్లా, మాజీ కౌన్సిలర్లు సోమా బాలయ్య, శ్రీనివాసులుయాదవ్, పాణ్యం సుబ్బరాయుడు, గోలే, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సిద్దవటం తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ బదిలీ



విశాలాంధ్ర-సిద్దవటం : సిద్దవటం తహసీల్దార్ పని చేస్తున్న లక్ష్మీదేవి చాపాడుకు బదిలీ అవగా డిప్యూటీ తహసీల్దార్గా పని చేస్తున్న రాజేష్ కృష్ణ వీరపునాయుని పల్లి తహసీల్దార్ బదిలీ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. చెన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ గా పనిచేస్తున్న వెంకటరమణను సిద్దవటం తహసీల్దార్ నియమించారు.

వై నాట్ 175 పోస్టర్లతో వైసీపీ నాయకుల జోష్

విశాలాంధ్ర-సిద్దవటం: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వై నాట్ 175 వైసీపీ నాయకులకు, ముఖ్య నేతలు దిశా నిర్దేశం చేసి కొత్త జోష్ నింపారు. విజయవాడలో ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో సోమవారం జిల్లాలోని వైసీపీ నాయకులకు ప్రచార ప్రతినిధుల సభలో పాల్గొ న్నారు. ఈ సభకు సిద్దవటం మండల వైసీపీ మండల కన్వీనర్ నీలకంఠా రెడ్డి, ఉప మండలాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, బొగ్గిడివారిపల్లి ఎంపిటీసి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, శోభన్ రెడ్డి, నిమ్మకాయల ప్రసాద్ రెడ్డి, కుప్పం సుబ్బారెడ్డి, మునలి చంద్ర ఓబుల్ రెడ్డి, బొగ్గిడివారిపల్లి ఉప సర్పంచ్ యల్లారెడ్డి, ఎల్లయ్య యాదవ్ ఉన్నారు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా



ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి: ఎస్పి

విశాలాంధ్ర -కడప : జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ్ కౌశల్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ బారిన పడ్డ బాధితులు ఫిర్యాదు మేరకు సంబంధిత పోలీస్ అధికారులకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రజలకు సైబర్ క్రైమ్ కు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్నా ఆన్ లైన్ వెబ్ సైట్ ద్వారా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయొచ్చని ప్రజలకు జిల్లా ఎస్.పి సిద్ధార్థ్ కౌశల్ సూచించారు.

స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర - వల్లూరు : వల్లూరు మండల పరిధిలోని బాలు గారి పల్లి గ్రామంలో స్మశాన వాటికకు స్థలం కేటాయించండి అని తహసిల్దార్ శంకర్రావుకు గ్రామ ప్రజలు సోమవారం వినతి పత్రం అందజేశారు. గతంలో ఉన్న స్మశాన వాటిక పట్టా భూమిలో ఉండడంతో ప్రస్తుతం ఆ పట్టాదారులు ఆ స్మశాన వాటికను ఆధీనంలో తీసుకున్నారు. ప్రస్తుతం బాలు గారి పల్లి గ్రామంలో స్మశాన వాటిక లేకపోవడంతో గ్రామస్తులు అవస్థలకు గురవుతున్నారు. ఏదైనా ప్రభుత్వ భూమి ఉంటే స్మశాన వాటికకు ఇవ్వాలని గ్రామ ప్రజలు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే ఇబ్బందికరంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శంకర్రావు మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వ భూమి ఉంటే స్మశాన వాటిక కేటాయిస్తామని గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ రెడ్డి ,విశ్వనాథ్ రెడ్డి, తిమ్మారెడ్డి, ఈశ్వర్ రెడ్డి ,కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు సోమవారం ప్రభుత్వ వైద్యశాలలో 40 మంది గర్భవతులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. సంస్థ చైర్మన్ రఘురామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ రామాంజనేయరెడ్డి, సంస్థ అధ్యక్షులు జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, జిల్లా కార్యదర్శి కల్లూరు గంగాధర్‌రెడ్డితో పాటు ప్రతినిధులు వై.రాజారెడ్డి, వై.సాంబశివారెడ్డి, తోట శ్రీనివాసులు రెడ్డి, సుబ్బరాయుడు, రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, రామగోవిందురెడ్డి, శ్రీరాములు, విశ్రాంత ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కోరం లేక సమావేశం వాయిదా

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభాభవనంలో సోమవారం జరగాల్సిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. సభ్యులు గైర్హాజరైన కారణంగా కోరం లేకపోవడంతో అధికారులు సమావేశాన్ని వాయిదా వేశారు. తిరిగి ఎంపీపీ అనుమతితో సమావేశం తేదీని నిర్ణయిస్తామని ఎంపీడీవో రంతుల్లయ్య తెలిపారు.

27వ రోజు చేరిన రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - మైదుకూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మైదుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు 27 వ రోజు రిలే నిరాహార దీక్ష చేస్తున్న మైదుకూరు నియోజకవర్గ తెదేపా నాయకులు మైదుకూరు పట్టణ అధ్యక్షులు దాసరి బాబు,చాపాడు మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి,మైదుకూరు మైనార్టీ అధ్యక్షులు పాలమాబు,కౌన్సిలర్ కుర్రా రాధా,సర్పంచ్ కొండా భాస్కర్ రెడ్డి, సుబ్బారాయుడు, రామ్మోహన్, ప్రభాకర్,బండి అమర్ నాథ్, షరీఫ్ ,సుబ్బిరెడ్డి, ప్రతాపరెడ్డి, లక్ష్మయ్య, నాగమోహన్,సలీమ్, లక్ష్మినారాయణ రెడ్డి,ఉస్సేన్ షా,గంగాధర్, రాకెట్ రఫీ,ప్రసాద్,వెంకట సుబ్బయ్య,చంద్రమోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, మధు, సుధాకర్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి ఏపీఓగా హరికృష్ణ బాధ్యతలు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ఇటీవల ఉపాధి సిబ్బంది బదిలీ కావడంతో వారి స్థానానికి బ్రహ్మంగారి మఠం ఉపాధి హామీ పథకం మండల ఏపీఓగా హరికృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. వీరితో పాటు సీఈ జగన్మోహన్‌రెడ్డి, సీఓలు మురళీమోహన్, నాగమనోహర్ రెడ్డి, టీఏలు రాధాకృష్ణరెడ్డి, రేణికరెడ్డయ్య బాధ్యతలు చేపట్టి మండల సోషల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, మండల అభివృద్ధి అధికారి వెంగమునిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఏపీఓ హరికృష్ణ మాట్లాడుతూ ఈ మండలంలో ఉపాధి హామీ ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించేవిధంగా చూస్తామని, ప్రతి కుటుంబానికి ఉపాధి పనులను కల్పిస్తామని అన్నారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులతో కలిసి ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పనులు కల్పించే కూలీలు అభివృద్ధి చెందేవిధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఏపీఓ వసంతకుమార్ దువ్వూరుకు బదిలీ అయ్యారు.

రిలే దీక్షలో ప్రత్యేక ఆకర్షణగా దూడూ బసవన్న

విశాలాంధ్ర-పులివెందుల: టిడిపి నాయకుల రిలేదీక్షలో దూడూ బసవ న్న ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక టీడీపీ కార్యాలయంలో గత కొంత కాలంగా మాజీ సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి ఆధ్వర్యంలో రిలేదీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం చక్రయపేట మండల టీడీపీ నాయకులు దీక్షలో కూర్చున్నారు. ఇదిలావుంగా అటువైపు వెళ్తున్న గంగిరెద్దు దీక్షా శిబిరం వైపు చూసింది. అంతట ఆ గోమాత శిబిరంలోకి వెళ్లి నేను సైతం చంద్రబాబుకు మద్దతుగా అన్నట్టు అక్కడే కాసేపు విశ్రమించింది. పశు పక్ష్యాది జీవరాసులు సైతం చంద్రబాబుకు సంఘీభావం తెలుపుతున్నాయన్న విషయాన్ని సీఎం జగన్ గ్రహించాలని టీడీపీ నాయకులు హితవు పలికారు.

సీపీఐ ఆధ్వర్యంలో ఆదర్శ వివాహం

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప జిల్లా చిలంకూరు గ్రామా నికి చెందిన షేక్షావల్లి బెంగళూరులో ఉద్యో గం చేసుకుంటూ అక్కడే స్థానికంగా నివాసం ఉంటున్న కే.శ్రీలత అనే అమ్మాయితో పరిచయం ఏర్పడి గత కొంతకాలంగా ప్రేమించుకుం టున్నారు. పెద్దలను ఒప్పించి వివాహం చేసుకోవాలని నిశ్చయించు కున్నారు. ఇందుకు అమ్మాయి తల్లిదండ్రులు నిరాకరించడంతో సిపిఐ కడప జిల్లా కార్య దర్శి గాలి చంద్రని ఆశ్రయించడంతో అబ్బాయి తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలో వీరిరు వురికి వివాహం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యు లు బాదుల్లా, నాయకులు చాంద్ బాషా, మునయ్య, వెంకట రాములు, బ్రహ్మం అరుణ్, తేజ, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

మండల సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలి

విశాలాంధ్ర -వల్లూరు : మండలంలో పలు సమస్యలు అధికారులు దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఎంపీపీ మల్లేశ్వరి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రం లోని మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలు మల్లేశ్వరి ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశాని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం లోని అజెండా అంశాలతో పాటుగా అభివృద్ధి సంబంధించిన ప్రణాళికలను ఈ సమా వేశంలో మనం చర్చించుకోవాలని ఈ సర్వసభ సమావేశం ముఖ్య ఉద్దేశమని అన్నారు. సమావేశానికి వచ్చే ముందు మండల స్థాయి , గ్రామస్థాయి అధికారులు అజెండాకు సంబంధిం చిన అంశాలను ఎంపీడీవోకు అందజేయాలని సూచించారు ఎప్పుడైతే ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్తాము అప్పుడే మండలం అభివృద్ధి చెందుతుందని అన్నారు.అనంతరం విద్యా ,ఉపాధి ,వ్యవసాయ ,గృహ తదితర శాఖ అధికారులు తమ యొక్క అజెండా అంశాలను సభకు చదివి వినిపించారు.అభివృద్ధికి సంబంధించిన అంశాలలో వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించి అభివృద్ధిని సాధించేలా ప్రతి ఒక్క అధికారి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శంకర్రావు, ఎంపీడీవో జుబేదా, ,ఈవోపీఆర్డి ప్రసాద్ ,అన్ని శాఖల అధికారులు ఎంపీటీసీలు ,సర్పంచులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాచుపల్లి బస్టాండ్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరం మసాపేట వద్ద జరుగుతున్న అభివృద్ధి పనుల లో భాగంగా మాచుపల్లి బస్టాండ్ లో ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ అలాగే అంబేద్కర్జి కమ్యూనిటీ హాల్ పునరుద్దరణ చేసి దళితుల కు ఉపయోగ పడేలా చేయాలనీ జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్, చైతల్యాల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ సెల్ లో జిల్లా కలెక్టర్‌కి సోషల్వి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ కడప నగరం సుందరికరణ లో భాగంగా మసాపేట లోని మాచుపల్లి బస్టాండ్ సర్కిల్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ మసాపేట పరిసర ప్రాంతాలలో ఎక్కువగా దళితుల మైన మా నివాసాలు ఎక్కువ గా వున్నాయి. దళిత ప్రాంతంలో మా ఆరాధ్య దైవం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ అలాగే ఎన్జీఓ కాలనీ వద్ద గల అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ పునరుద్దరణ చేసి దళితులకు శుభకార్యలకు మీటింగ్ లకు కోచింగ్‌లకు ఉపయోగ పడేలా చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జై భీమ్ మాల మహాసేన ఉపాధ్యక్షులు లావణ్య, శ్యాంసున్ పాల్గొన్నారు.

ఎగిసే విప్లవ కెరటం చెగువేరా:ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ఎగిసే విప్లవ కెరటం చెగువేర అని యువత ఆయనని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన స్ఫూర్తితో విభజన హామీల అమలు కోసం కడప ఉక్కు కోసం యువత చెగువేర స్ఫూర్తితో పోరాటాలలో భాగస్వామ్యం అవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గండి సునీల్‌కుమార్ తెలిపారు. చెగువేర వర్ధంతి సంధర్భంగా బ్రహ్మంగారి మఠం మండలంలోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నాడు అమెరికా సామ్రాజ్యవాదానికి ఎదురొడ్డి, క్యూబా పోరాటంలో కీలకపాత్ర పోషించిన వీరుడు చెగువేర అన్నారు. ప్రస్తుతం యువతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంకుగా వాడుకుం టున్నారని, విభజన హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం బీజేపీ ప్రత్యేక హెూదా, కడప ఉక్కు పరిశ్రమను విస్మరించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ కేంద్రాన్ని రాష్ట్ర హక్కుల కోసం మోడి దగ్గర తాకట్టు పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు కలివేరు రాజశేఖర్, సహాయ కార్యదర్శి దేవకుమార్, సుధాకర్, తేజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణం లోని 39వ వార్డులో టీడీపీ నియోజికవర్గ ఇంచార్జ్ డా.జీవి ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచి బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రవీణ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాసంక్షేమం చేస్తామని తండ్రి పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ, ప్రశ్నించిన ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెడుతూ అరాచక పాలన చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి రాబోవు ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంను మరిచి ప్రతిపక్షాలపై కేసులతో భయపెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారని తెలిపారు. నైపుణ్యశిక్షణ కేంద్రాలతో మన పిల్లలకు ఉద్యోగాలు కల్పించడం నేరమా అంటూ ప్రశ్నించారు. రాజకీయ కక్షతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. జగన్ కుట్రను ఎండగడుదాం. .బాబుతో నేను అని చాటు చెపుదాం అని తెలిపారు. ఆధారాలు లేని ఆరోపణలతో చంద్రబాబును జైల్లో పెట్టి వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ సావిత్రమ్మ, బీసీ నాయకుడు బొర్రా రామాంజినేయులు, మాజీ కౌన్సిలర్ పాణ్యం సుబ్బరాయుడు, పెద్దఎత్తున టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

విశాలాంధ్ర -కడప కలెక్టరేట్ : ఇష్టపడి కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకుని తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చిన వారు అవుతారని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎంబీఏ, ఎంసీఏ కోర్సులో చేరిన విద్యార్థిని విద్యార్థులకు ఓరియంటేషన్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో క్రమశిక్షణతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని, క్యాంపస్ ప్లేస్మెంట్ నిర్వహించడంతో ఎల్లప్పుడూ ముందుంటామని వారు పేర్కొన్నారు. మా కళాశాలలో ర్యాగింగ్ అనేది ఉండదని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎంబీఏ ఎంసీఏ విభాగాధిపతులు, పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లలో జనరల్ బోగీలో పెంచాలి

విశాలాంధ్ర-కడప రూరల్ : ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు బి.దస్తగిరి, నగర కార్యదర్శి ఎస్కే మైనుద్దీన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రయాణి కులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్న రైల్వే శాఖ ప్రతి రోజు దేశంలో వివిధ ప్రాంతాలకు కోట్లాదిమంది ప్రజలు రైళ్లలోనే ప్రయాణం చేస్తున్నారు. రైల్వే శాఖ కూడా ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యత ఇస్తుంది. ప్రమాదాలు కూడా జరగకుండా నిరంతరం రైల్వే సిబ్బంది కృషి చేస్తుంది. రైల్వే టికెట్ రేట్లు కూడా అందుబాటు ధర ఉండడం సమయానికి అనుగుణంగా రైలు నడవడం మంచి పరిణామం. కరోనా కారణంగా ప్యాసింజర్ రైలు నిలిపివేయడం తర్వాత తిరిగి పునప్రారంభం కావడం లేదు. కేవలం ఎక్స్ప్రెస్ రైలు తిరగడంతో ఎక్కువ రిజర్వేషన్ బోగీలు ఉన్నాయి. జనరల్ బోగీలు ప్రతి రైలు కు రెండు మాత్రమే జనరల్ బోగీలు ఉన్నాయి. దీనివల్ల పేద ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. జనరల్ బోగీలలో ప్రజలు ఒకరిపై ఒకరు నిలుచుకొని ప్రయాణం చేస్తున్నారు. ప్యాసింజర్ రైళ్లను పునః ప్రారంభించాలి.వందే భారత్ రైల్ టికెట్ ధరలను తగ్గించాలి.రైల్వే శాఖను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలి. ప్రయాణికుల భద్రతకు ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలి. రైల్వే శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలి, రైల్వే క్యాంటీన్ ప్యాట్రీకారులు అమ్మే ఆహార పదార్థాలు కాల్టిగా ఉండాలి, రైల్వే కోచ్, బాత్రూంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.కరోనాకు ముందు వివిధ స్టేషన్లో ఆగు ఎక్స్ప్రెస్ రైలు యధావిధిగా ఆగేవిధంగా చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బ్రహ్మం నగర అధ్యక్షులు శివ నాగేంద్ర ఉపాధ్యక్షులు సంజీవ్, హసన్ షరీఫ్, నాగార్జున పాల్గొన్నారు.

దసరా వస్తుంది మా అల్లుల పరిస్థితి ఏంటి ఎమ్మెల్యే గారు.. జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: దసరా పండుగ వస్తుంది మా అల్లుల పరిస్థితి ఏమిటని ఎమ్మెల్యే రాచమల్లుకు ప్రజలు అడిగేందుకు సిద్ధంగా ఉన్నారని జనసే న పార్టీ నాయకులు మాదాసు మురళీ పేర్కొన్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాచమల్లు ఎన్నికలకు ముందు నియోజికవర్గంలో దసరా వస్తే అల్లుళ్లు దోమలు దెబ్బకు వచ్చే పరిస్థితి లేదని, నన్ను గెలిపిస్తే దోమలు లేని దేశం ఇస్‌లాండ్‌గా మారుస్తానని, దసర పండుగకు ప్రతి కుటుంబం అల్లుళ్లని పిలిపించుకొని హాయిగా గడపవచ్చని ప్రగల్భాలు పలికారని, కానీ ఆయన గెలిచి దాదాపు నాలుగున్నర సంవత్సరం అయిన ఎక్కడ ఆ దిశగా ప్రయత్నమే చేయలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రొద్దుటూరులో ఎక్కడా చూసిన దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను డెంగ్యూ, మలేరియ, టైఫాయిడ్‌కు గురి చేసి హాస్పిటల్ పాలు చేస్తున్నాయన్నారు. మురికి కాలువల్లో నాణ్యమైన మందు చల్లక ఎక్కడ చూసిన మురికి కుంపల్లు చేసి ప్రజలను అనారోగ్యానికి గుచి చేస్తున్నారని అన్నారు. జనసేన పార్టీ ఎటువంటి పోరాటాలకైన చేయడానికి వెనుకాడబోమని అన్నారు. ఎమ్మెల్యే ఇప్పటికైన పారిశుద్ధ్యంపై దృష్టి సారించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సైనికులు భాస్కర్‌రెడ్డి, హుస్సేన్, రమణారెడ్డి, రంగన్న, ఓబులేసు, కిరణ్‌రాయల్, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా జలాల పునఃపంపిణీ నోటిఫికేషన్ రాష్ట్రానికి తీరని నష్టం

బీజేపీ, వైసీపీ రాష్ట్రానికి పట్టిన శని గ్రహాలు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రాష్ట్రానికి రాహుకేతువులుగా, శని గ్రహాలుగా దాపరించాయని మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. మోడీ మోసగారితనం వల్ల జగన్ చేతకానితనం వల్ల రాష్ట్రం ఇప్పటికే అనేక విధాలుగా నష్టపోయిం దన్నారు. రాష్ట్రానికి సంజీవిని లాంటి ప్రత్యేక హెూదా రాలేదు, రాయలసీమ ఉత్తరాంధ్రకు బుందేల?ండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ రాలేదు, కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంటు ఏర్పాటు కాలేదు, దుగ్గరాజపట్నం ఓడరేవు నిర్మాణం కాలేదు, రాష్ట్రం రాజధాని లేని అనాధ అయింది, పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్ధకమయ్యింది, విశాఖ మెట్రో రైలు రాలేదు, విజయవాడ మెట్రో రైలు రాలేదు, విశాఖ రైల్వే జోన్ రాలేదు, విశాఖ చెన్నై పారిశ్రామిక కారిడారు రాలేదు, కాకినాడ పెట్రో కెమికల్ కాంప్లెక్స్ నిర్మాణం కాలేదు. 9,10 షెడ్యూల్ లోని నూటికి పైగా సంస్థలు రాష్ట్రానికి రాలేదు. ఐఐటి లాంటి 13 కేంద్రీయ సంస్థల నిర్మాణం నత్తనడకన సాగుతుందన్నారు. సాగునీటి రంగానికి బిజెపి,వైకాపా ప్రభుత్వాలు చేసిన ద్రోహం అంతా ఇంతా కాదు, రాష్ట్రానికి వరప్రసాదిని లాంటి జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణం ప్రశ్నార్థకం అయింది. ఎగువ రాష్ట్రమైన తెలంగాణ శ్రీశైలం రిజర్వాయర్ ఆధారంగా 155 టీఎంసీల సామర్థ్యం గల పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి- డిండివాటర్ గ్రిడ్ ఎత్తిపోతల పథకాలను నీటి కేటా యింపులు లేకుండా, అనుమ తులు లేకుండా శర వేగంగా నిర్మిస్తోంది. ఇవి పూర్తి అయితే కృష్ణ నది మీద ఉన్న రాష్ట్ర ప్రాజెక్టులన్నీ నిరుపయోగం అయిపోతాయి. అయినా జగన్ ప్రభుత్వం కుంభకర్ణుడిలా నిద్రపోతుం దన్నారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ నివేదిక అమలు అయితే రాష్ట్రం తీవ్రంగా నష్టపో తుందని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేయగా అనుమతులు రాకుండా స్టే లభించింది. ఆ స్టేని ఎత్తివేయమని మోడీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో అఫిడవిట్ వేయడం దారుణం, అయినా జగన్ ప్రభుత్వం మోడీకి మద్దతు ఇస్తుం దన్నారు. కొత్త పరిశ్రమలు రావు, జలవిద్యుత్ ఉత్పత్తి కాక రాష్ట్రం చీకటి ఆంధ్రప్రదేశ్ అవుతుందన్నారు. ఇప్పటికైనా స్వార్ధ ప్రయోజనాలు పక్కన పెట్టి రాష్ట్ర విశాల ప్రయోజనాల కోసం అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని రాజకీయ, న్యాయ పోరాటాలు వెంటనే మొదలు పెట్టాలని లేదంటే రాష్ట్ర ద్రోహిగా, చరిత్ర హీనుడిగా జగన్ నిలిచిపోతారని తులసి రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు విష్ణు ప్రితమ్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు నజీర్ అహ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటరమణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, మైనారిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలీ ఖాన్, ఆరీపుల్ల, మామిళ్ళ బాబు, లావణ్య, శివ, గౌరీ పాల్గొన్నారు.

కేఎస్ఆర్ఎమ్‌లో కార్యశాల ప్రారంభం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కేఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో, కళాశాల ఈసీఈ, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ విభాగం వారి సంయుక్త అధ్వర్యంలో సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్, కేంద్ర ప్రభుత్వ సంస్థ న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో ఈ నెల 09 -13 వ తేదీ వరకూ "స్మార్ట్ హైబ్రీడ్ పునరుత్పాదక శక్తి సాంకేతికతలు " అనే అంశంపై నేడు కార్యశాలను లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరైన సహ ఆచార్యులు డాక్టర్ విజయ కుమార్ కృష్ణ సామీ ఐఐఐటిడిఎమ్, కాంచీపురం మాట్లాడుతూ శక్తి సరఫరా యొక్క సమతుల్యత మరియు విశ్వసనీయత మెరుగుపరచడానికిస్మార్ట్ గ్రీడ్లు అవసరం అని, 2030 సంవత్సరం నాటికి పునరుత్పాదక శిలాజ రహిత ఇందన వనరులు నుండీ 500 గిగా వాట్స్ శక్తి ఉత్పత్తికీ నిబద్ధత అని, డేటా సైన్స్, బ్లాక్ చైన్, సైబర్ సెక్యూరిటీ, వంటి కొత్త సాంకేతిక నైపుణ్యంతో అవసరం అని పేర్కన్నారు. ఈ కార్యశాలలో 50 మంది వివిధ ప్రాంతాల నుండి పాల్గొన్నారు. ఈ విధమైన కార్యశాలను నిర్వహించటం పట్ల కళాశాల వైస్ చైర్మన్ శ్రీ కందుల మదన్మోహన్ రెడ్డి గారు, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) తమ హర్షన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రదానాచర్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి ప్రేమ్ కుమార్, ఈ సీ ఈ విభాగాధిపతులు డాక్టర్ జీ హేమలత, ప్రోగ్రామ్ సమన్వయ కర్త డాక్టర్ ఎమ్. వెంకట నారాయణ,డాక్టర్ టీ. మారి ప్రశాంత్, డాక్టర్ సోను కుమార్,అధ్యాపక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నదానం దేవుడిచ్చిన వరం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆకలైన వారికి కడుపునిండా అన్నం పెట్టడం దాహం వేసిన వారికి నీరు ఇవ్వడం వంటి పద్ధతులు దేవుడు ఇచ్చిన వరం లాంటివని మండల వైసీపీ యువ నాయకులు మేకపాటి నందకిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఒంటిమిట్టలోని కాశీవిశ్వేశ్వర దేవాలయం నందు రాచపల్లె గ్రామానికి చెందిన పందేటి ధనుంజ యరాజు వారి జ్ఞాపకార్థం వారి కుమారుడు పందేటి నాగార్జునరాజు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణకు మేకపాటి నందకిశోర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో మంచివని రాగి సంగటి, శెనక్కా యల పచ్చడితో శరీరం ధృడంతో పాటు ఆరోగ్యకరంగ ఉంటుందని ప్రతి ఒక్కరు చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం వలన బిపి, షుగర్ వ్యాధులు దరిచేరవన్నారు. ముఖ్యంగా పేదలకు, యాచకులకు, బాటసారులకు ఆకలి తీర్చిన వారవు తామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బాబు, రాచపల్లె గ్రామస్తులు, వంటమాస్టర్ రమణ, ప్రయాణికులు, పాల్గొన్నారు.

ఫుల్‌స్టాక్ సాఫ్ట్‌వేర్‌పై శిక్షణ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాలలో ఫుల్‌స్టాక్ సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానంపై శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వసుంధర మాట్లాడుతూ నాల్గో సంవత్సరం చదువుతున్న సీఎస్ఈ, ఈసిఈ, ఈఈఈ విద్యార్థులకు పదిరోజులుగా శిక్షణ ఇస్తున్నామన్నారు. వీరికి ట్రైనర్ అంకిత్ ఆధ్వర్యంలో ఫుల్‌స్టాక్ సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానంపై శిక్షణా తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ఇలాంటి శిక్షణా తరగతులు భవిష్యత్‌లో పైన తెలిపిన కోర్సులకు సంబంధించిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పల్ సూర్య నారాయణరెడ్డి, ప్లేస్‌మెంటు ఆఫీసర్ మురళి, అసిస్టెంటు ప్లేస్‌మెంటు ఆఫీసరు సాంబయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవాడ తరలిన వైసీపీ ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణం నుంచి వైసీపీ ప్రజాప్రతినిధులు విజయవాడ వెళ్లారు. అక్కడి ఇందిరాగాంధీ మున్సి పల్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి విస్తృత సమావేశంలో పాల్గొన్నారు. రాబోవు ఎన్నికల నేపథ్యంలో 53 నెలల వైసీపీ ప్రభుత్వ పాలనపై చేపట్టిన అభివృద్ధి అంశాలను సమావేశంలో వివరించనున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్ కావాలన్న నినాదంతో పార్టీ శ్రేణులకు దిదశా నిర్దేస్తారని వైసీపీ వర్గీయులు తెలిపారు. విజయవాడకు వెళ్లిన వారిలో వైసీపీ మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, క్లస్టర్-1 కన్వీనరు హాలు గంగాధర్‌రెడ్డి, క్లస్టర్-2 కన్వీనరు హాఫీజ్, కౌన్సిలరు రాజశేఖర్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనరు చంద్రమౌళి ఉన్నారు.

సురక్ష పేదలకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర-లింగాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామరక్ష అని ఎంపీపీ రమాదేవి అన్నారు. లింగాల మండలం వెలిదండ్ల గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రమాదేవి మాట్లాడుతూ పేదల కోసం ముఖ్యమంత్రి జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దీంతో ప్రజల ఆరోగ్య పట్ల సీఎం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. శిబిరంలో వైద్యసిబ్బంది ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచు మల్లికార్జున రెడ్డి, స్పెషలాఫీసరు మల్లికార్జున, ఎంపీడీవో సురేంద్రనాథ్, తహశీల్దార్ లక్ష్మినారాయణ, వైద్యాధికారి సుభాషిణి, ఆరోగ్య సిబ్బంది, ఆశావర్క ర్లు, వైసీపీ నాయకుడు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజారెడ్డి కాలనీలో.. బాబుతో నేను

విశాలాంధ్ర - పులివెందుల: పట్టణంలోని 20వ వార్డు పరిధి లోని రాజారెడ్డి కాలనీలో సోమవారం టిడిపి నాయకులు బాబుతో నేను అన్న కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా చంద్ర బాబు అక్రమ అరెస్టు గురించి ఆ ప్రాంత ప్రజలకు వారు వివరిం చారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్. మహబూబ్ భాషా, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్.ఖాసీం వల్లి. షేక్. సమద్, యూసుఫ్ భాషా, జోష్ మహమ్మద్,నాగిన్ బాషా, నజీర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా

స్పందన ఫిర్యాదులకు సత్వరం పరిష్కారం చూపాలి: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి : స్పందన ఫిర్యాదులకు సత్వరం పరిష్కారం చూపాలని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ఎస్పీ కృష్ణారావు ఆదేశించారు. సోమవారం అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి ఎస్పీ నేరుగా వెనుతులను స్వీకరించారు. సోమ వారం నిర్వహించిన స్పందనలో " 90 " మంది ఎస్పీని కలిసి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని ఎస్పీకి విన్నవించు కున్నారు. స్పందనకు వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం పరిష్కారం చూపాలన్నారు. అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా పోలీసు అధికారులును ఎస్పి ఆదేశించారు.

మధ్యాహ్నం ఉడికి ఉడకని గుడ్డు

విశాలాంధ్ర -రామసముద్రం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా ప్రభుత్వ పాఠశాల ల్లో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు నాణ్యమైన మెనూ తీసుకొచ్చింది. అందులో విద్యార్థులకు పౌష్టికంగా ఎదిగేందుకు కోడిగుడ్డు ఇస్తోంది. అయితే గడచిన శుక్రవారం నుండి మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలలో గుడ్డు సరఫరా లేక ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక తూర్పు పాఠశాల వనగానిపల్లెలోనే కాక పలు ప్రాథమిక పాఠశాలలో కోడి గుడ్డు వేరుక పాఠశాలల్లోనూ చేబదులుగా తీసుకునే పరిస్థితి ఏర్పడింది. కోడిగుడ్డు సరఫరా చేసే ఏజెన్సీలు సకాలంలో సరఫరా చేయకపోవడంతోని ఇలాంటి పరిస్థితి ఏర్పడుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఈ విషయమై ఎంఈఓ హేమలతను వివరణ కోరగా కోడిగుడ్లు లేని విషయం తనకు తెలియదని విషయం జిల్లా ఉన్నతాధికారులకు తెలియపరుస్తానని చెప్పారు.

మెరుగైన ఆరోగ్యం కోసమే జగనన్న సురక్ష

విశాలాంధ్ర-పీలేరు:- ప్రజలకు మెరుగైన ఆరోగ్యం కోసమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష పథకం ప్రవేశపెట్టారని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. సోమవారం మండలంలోని మల్లికుంటపల్లి పంచాయతీలో సర్పంచ్ రెడ్డి రామ్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 35 మంది పేషంట్లకి రక్త పరీక్షలు, షుగర్ బీపీ టెస్ట్ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గంగయ్య, సర్పంచ్ రెడ్డి రాములు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజా వైద్యానికి పెద్దపీట వేస్తూ ప్రజల ఇంటి వద్దకే వైద్యాన్ని అందిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండేటట్లు చూడాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బాబు రెడ్డి, మద్దిరాల మల్లికార్జున సచివాలయ, వైద్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాజంపేట శాఖ చైర్మన్ తుంగా రమణా రెడ్డి, అధ్యక్షుడు యస్ అబ్దుల్లా, ఉపాధ్యక్షుడు యస్ శివరాజ్ డైరెక్టర్లు నంద కిషోర్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మన్నూరు హరిజనవాడ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం అందించి తగిన సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న చిరు సహాయానికి సెంటర్ నిర్వాహకురాలు మరియు పాల్గొన్న స్త్రీలు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ సభ్యులు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా రక్త దాన శిబిరాలు, పర్యావరణ కాలుష్యము నియంత్రించే విధంగా చెట్లు నాటే కార్యక్రమం పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం ఉచిత బాడీ ఫ్రీజర్ మరియు శాంతి రథం మరియు గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం మొదలైన సేవా కార్యక్రమాలను గూర్చి తెలిపారు.

ప్రజలలో సంతృప్త స్థాయి పెరిగేలా పరిష్కారం వుండాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలపై శ్రద్ధ పెట్టి ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందువప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జేసీ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్వో సత్యనారాయణలు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.

వైసీపీని నమ్ముకుని సర్వస్వాన్ని కోల్పోయా
వైకాపా జిల్లా సంయుక్త కార్యదర్శి ఆరం రెడ్డి

విశాలాంధ్ర -సుండుపల్లె: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని సర్వస్వం కోల్పోయానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి అరంరెడ్డి పేర్కొన్నారు సోమ వారం అరెమ్మ ఆలయ ప్రాంగణంలో తన అనుచరులతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా వైఎస్సార్ కుటుంబం కోసమే పని చేశాను. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీని నమ్ముకున్నదుకు కార్యకర్తలను నా కుటుంబాన్ని తుంగలో తొక్కేరు.అందుకే ఈ నిర్ణయానికి వచ్చామని ఆవేదన వ్యక్తం చేశారు పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం,జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయడం కోసం ఎన్నో కష్టలు,నష్టాలకు ఓర్చి పనిచేశామని కష్టపడిన అవమానాలు తప్ప ఆదరణ లేదని అందుకే తెలుగుదేశం పార్టీ నాయకులు పోలి సుబ్బారెడ్డి అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరనున్నట్లు ప్రకటించారు. తెదేపా నేత పోలి సుబ్బారెడ్డి అరంరెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తూ తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు,లేక వారి సతీమణి భువనేశ్వరి రాజంపేట పర్యటనలో అరంరెడ్డి తోపాటు ఆయన అనుచరులను తెదేపాలో చేర్చుకుంటామని తెలిపారు.

అనారోగ్యంతో విఆర్ఓ మృతి

విశాలాంధ్ర-బి.కొత్తకోట: మండలంలోని గట్టు పంచాయతీలో పనిచేస్తున్న వీఆర్వో శివకుమార్ స్వామి అనారోగ్యంతో బెంగళూరులో ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు ఆయన కుటుంబీకులు తెలిపారు. ఈయన స్వగ్రామం పిటీఎం మండలం మదుమూరు బి కొత్తకోట ఎమ్మార్వో రఫీక్ మహమ్మద్ ఆర్ఐ బాలాజీ విఆర్వోలు అశోక్ కుమార్ వెంకటేష్ నరసింహులు అమర్ నారాయణ పలు ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు ఆయన భౌతికాయానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు . సందర్భంగా తాహిశీల్దార్ మాట్లాడుతూ ప్రజలతోనూ కార్యాలయ సిబ్బందితోనూ కలిసి మెలిసి ఉండే విఆర్ఓ శివకుమార్ స్వామి హఠాత్తుగా మృతి చెందడం బాధాకరమని అన్నారు .వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మిట్స్‌లో డేటా సైన్స్‌పై వర్క్ షాప్

విశాలాంధ్ర -మదనపల్లె: సమీపంలో మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగము వారు రెండు రోజుల పరస్పర ఒప్పంద వర్కుషాపును ప్రారంభించారు. ఈ కార్యక్ర మానికి రిసోర్సు పర్సన్స్ గా ఫౌండర్ అండ్ సీఈఓ షేక్ ఫ్రీత్ మరియు ఎండీ. ఇలియాస్ ఆల్టసేన్సే టెక్నాలజీ సర్వీసెస్, చెన్నై, తమిళనాడు పాల్గొన్నారు. మాట్లాడుతూ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అనేది టెక్నాలజీ దేవలప్మెంట్, దీనిలో నెట్‌వర్కింగ్ ద్వారా ఎన్నో ఎలక్ట్రానిక్ పరికరాలు అనుసంధానం చేయబడి సమాచార సేకరణకు ఉపయోగపడు తుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాఫ్ట్వేర్‌తో పాటు హార్డ్వేర్ అనుసంధాన ప్రాజెక్ట్స్ చేయడం చాలా ముఖ్యమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ గారు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క విద్యార్థి ఉపయోగించుకోవాలని, సాఫ్ట్వేరుతో పాటు హార్డ్వేర్ అనేది గట్టి పోటీ ఇస్తుందని పరస్పర ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. ఈ వర్కుషాపుకు విద్యార్థుల తో పాటు అధ్యాపకులు, విభాగాధిపతి డాక్టర్ కుసుమ మరియు ఏ కళ్యాణ్ కుమార్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం

విశాలాంధ్ర-రామాపురం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు వరం లాంటిదని ఎంపీడీవో హైదరవల్లి వైద్యాధికారి విజయ్ కుమార్ లు అన్నారు. మండలంలోని గోపగుడిపల్లె సచివాలయం వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వాటి ప్రాధాన్యత గురించి ప్రజలకు ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధులకు సంబంధించి గ్రామాలలో పలు రకాల వ్యాధులకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించారు గ్రామాలలో జరిగే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పలు వ్యాధులకు సంబంధించిన వైద్యాధికారులు వ్యాధిగ్రస్తులకు చికిత్సలు చేసి వారికి ఉచితంగా మందులు ఇవ్వడమే కాకుండా దీర్ఘకాలికంగా అనుభవిస్తున్న వారికి పెద్ద ఆసుపత్రులలో చికిత్సల కోసం ప్రభుత్వం పంపడం జరుగుతుందన్నారు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి విజయ్ కుమార్, వినోద్ కుమార్ మాజీ సర్పంచ్ ముంగర సుబ్బయ్య ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో 18 నెలలు జైలు శిక్ష

విశాలాంధ్ర-నందలూరు :: చెక్ బౌన్స్ కేసులో నందలూరు జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కే.లతా ఓ ముద్దాయికి సోమవారం పద్దెనిమిది నెలలు జైలుశిక్షను విధిస్తూ తీర్పు యివ్వడం జరిగింది. సి సి నెంబరు 12/19 కేసులో నందలూరుకు చెందిన షేక్ గౌస్ పీర్ భాషా అను అతను నందలూరుకు చెందిన యెద్దల క్రిష్ణమూర్తి దగ్గర నుండి 2018వ సంవత్సరంలో 30 లక్షలు రూపాయలను అప్పుగా తీసుకొని తిరిగి చెల్లించేందుకు చెల్లని చెక్‌ని యివ్వగా, దీనిపై కోర్టుకు వెళ్లిన యెద్దల కృష్ణమూర్తికి నష్ట పరిహారంగా 30 లక్షల సొమ్మును 5 ప్రామిసరీ నోట్ల పరిహారంగా యిస్తూ ఒక సంవత్సరం ఆరు నెలలు జైలుశిక్ష అనుభవించాలని న్యాయస్థానం తీర్పు యివ్వడం జరిగింది.

మడితాడులో జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - సుండుపల్లి : జగనన్న ఆరోగ్య సురక్షను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి గుణశేఖర్ పిళ్ళై పేర్కొన్నారు మండల పరిధిలోని మడితాడు పంచాయతీ జీకే రాచపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య అవసరాలను గుర్తించి వాటిని కచ్చితంగా పరిష్కరించేలా జగనన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.గ్రామాలలో జరిగే సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గుణశేఖర్ పిళ్ళై, ఎంపీడీవో రామచంద్ర, వైద్య స్పెషలిస్ట్ డాక్టర్లు,సునిల్ కుమార్ నాయక్ సమీరా బాను, హసన్ వలి, మాజీ ఎంపీటీసీ చంద్రనాయక్ ఆశా వర్కర్లు, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియో చెల్లించాలి: సీపీఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలంలోని విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి కరెంటు షాక్ కు గురై మృతి చెందిన కుటుంబాలకు వెంటనే ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి ఆదుకోవాలని ఓబులవారిపల్లి సిపిఐ మండల కార్యదర్శి సి నాగమ్మ డిమాండ్ చేసింది. సోమవారం శంకరాపురం దళితవాడ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా నాగమ్మ మాట్లాడుతూ శంకరాపురం దళితవాడలలోని ఇండ్ల పైన కరెంటు తీగలు ఉన్నాయని ఎప్పుడైనా ప్రమాదం జరుగుతుంది వెంటనే విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి ఇండ్లపై నుంచి పోయిన కరెంటు తీగలను క్రమబద్ధీకరించాలని కోరారు. కరెంటు తీగల వలన మృతి చెందిన కుటుంబాలకు అందరికీ వెంటనే ఎక్స్ గ్రేషియా మంజూరు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇండ్ల పైన ఉన్న కరెంటు తీగలను తొలగించాలని అనేకమార్లు అధికారులు దృష్టికి తీసుకు పోయామన్నారు. దళితవాడల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ఎం కృష్ణవేణి, సహాయ కార్యదర్శి పత్రా వరమ్మ, జి సుబ్రహ్మణ్యం, లింగం లక్ష్మీదేవి, జయరామయ్య, సక్కుబాయి, రామచంద్ర, మరియమ్మ తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలికి ఘన సన్మానం

విశాలాంధ్ర- రామాపురం : అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆర్కే పార్టీ ట్రస్ట్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయిలో అవార్డు పొందిన పాత మేదరపల్లె ఎంపీపీ ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న సౌభాగ్య లక్ష్మి కి ఈ అవార్డు రావడం ఎంతో సంతోషదాయ కమని పాఠశాల కమిటీ చైర్మన్ సుహాసిని పాఠశాల ప్రధానోపాధ్యాయు డు శ్రీరాము లు నాయక్ లు సోమవారం ఆమెను ఘనంగా సన్మానించార ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ మాట్లాడుతూ సౌభాగ్య లక్ష్మి జోనల్ స్థాయిలో అవార్డు అందుకోవడం మన స్కూలుకు ఎంతో పేరు తెచ్చింది అన్నారు ఉపాధ్యాయులుగా ఆమె చేసిన సేవలకు గుర్తించి జిల్లా చైర్మన్ అమర్నాథ్ రెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డిలో చేతుల మీదుగా ఆమె అవార్డు అనుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను గుర్తించి అవార్డు రావడంహర్షణీయ ఉన్నారు ఆమె సర్వీసులో మరిన్ని ఉత్తమ అవార్డు అందుకోవాలని వారు ఆకాంక్షించారు పాఠశాలలోకి వచ్చిన విద్యార్థులకు తల్లిదండ్రులకు సన్మాన గ్రహీత శోభాగ్య లక్ష్మిఅతిథి భోజనం ఏర్పాటు చేశారుసన్మాన కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరామ్ నాయక్ కమిటీ మెంబర్ల విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సర్పంచ్ ఘన సన్మానం

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు నియోజకవర్గం పీలేరు మేజర్ పంచాయతీ తొలి ముస్లిం మహిళ సర్పంచిగా జీనత్ షఫీ కు మాల మహానాడు ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గుబ్బిం నారాయణ మరియు ప్రజా సంఘాలు వారి ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుబ్బిం నారాయణ మాట్లాడుతూలి జీనత్ షఫీ మంచి సేవాభావం, దాన ధర్మాలు అదేవిధంగా వారి యొక్క ప్రవేట్ సంస్థల్లో ఎంతోమంది పేద ప్రజలకు ఆశ్రయం కల్పించి అండగా నిలబడ్డారు. అదేవిధంగా ఎంతోమంది పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు తాగునీటి సమస్యలు సొంత నిధులతో కూడా జీనత్ షఫీ పరిష్కరించడం జరిగింది. ఈ సన్మాన సభ కార్యక్రమంలో మాల మహానాడు ఐక్యవేదిక రాయలసీమ రీజనల్ కన్వీనర్ చీకటి పల్లి రామాంజులు జిల్లా ఉపాధ్యక్షులు బెల్లం రమేష్ జిల్లా కార్యదర్శి మద్దెల రమేష్ ప్రజా సంఘాల సీనియర్ నాయకులు ముల్లంగి చంద్రయ్య, జంపే విజయ్ యువ నాయకులు సద్దల ప్రేమ్ కుమార్ మాల మహానాడు ఐక్యవేదిక పీలేరు మండల జాయింట్ సెక్రటరీ పల్లం నారాయణ ఇటుకల రెడ్డప్ప వెంకట్ నాగులు, సి. సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

చోరీల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎస్ఐ

విశాలాంధ్ర-గాలివీడు: చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఎస్ఐ వెంకట శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ప్రజలు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడు తూ అపరిచిత వ్యక్తులు,కొత్తవారు తారస పడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు సెలవు దినం,పర్వదినాల్లో ఇంటికి తాళం వేసి బంధువుల ఇళ్లకు వెళ్ళేవారు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు.దుకాణాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అలాగే వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరదన్నారు.ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

రహదారి నిబంధనలు తప్పక పాటించాలి: సీఐ

విశాలాంధ్ర-మదనపల్లి : రహదారి నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాలను నివారించాలని మదనపల్లి వన్ టౌన్ సిఐ మహబూబ్ బాషా తెలిపారు. అన్నమయ్య జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాల మేరకు మదనపల్లి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కేశప్ప ఆధ్వర్యంలో శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో నిర్వహించిన రోడ్ సేఫ్టీ అవేర్నెస్ రహదారి భద్రత సదస్సుకు సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జీవితం చాలా విలువైనదన్నారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలు పాటించి అప్రమత్తతతో డ్రైవింగ్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాల నివారించవచ్చునని తెలిపారు. మితిమీరిన వేగం నిర్లక్ష్యం కారణంగా చాలామంది రోడ్లపై తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని కన్నవారికి గర్భశోకాన్ని మిగిలుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు నిజజీవితంలో ఎలా క్రమశిక్షణతో ఉన్నత శిఖరాల అధిరోహిం చాలో ఆయన వివరించారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ ఎక్స్పర్ట్ శ్రీ హుస్సేన్ సైబర్ నేరాలు వాటిని ఎలా ఎదుర్కోవాలో ఎలా అప్రమత్తంగా ఉండాలో టూటౌన్ ఎస్ఐ శ్రీ హేమాద్రి తెలిపారు. ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ.. క్రమశిక్షణ బాధ్యత కలిగిన విద్యార్థిని విద్యార్థులు జీవితం లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని తమ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రుల యొక్క ఆశలు వమ్ము చేయరాదని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ డిజి రామమూర్తి మరియు మహిళా పోలీసులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

త్యాగానికి ఆత్మగౌరవానికి మారుపేరు కాన్సీరామ్

విశాలాంధ్ర- పీలేరు: కాన్సీరామ్ 17వ వర్ధంతిని పురస్కరించుకొని నేడు పీలేరులో బాస్ కార్యాలయం నందు బాస్ నాయకులతో కలిసి భార తీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ కాన్సీరాం స్థాపించిన బీఎస్పీ పార్టీ అనతి కాలంలోనే దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ లో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించిందని, అలా నాలుగు సార్లు ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పీఠంపై బలహీన వర్గానికి చెందిన దళిత మహిళ మాయావతిని కూర్చో బెట్టి పీడిత వర్గాల ప్రజలకు రాజ్యాధికారాన్ని అందించారని కావున కాన్సీరామ్ ని స్ఫూర్తిగా తీసుకొని బహుజన వర్గాల ప్రజలందరూ ఏకమై రాజ్యాధికారం వైపు ప్రయాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ సీనియర్ నాయకులు ముల్లంగి కృష్ణయ్య, నాయకులు యర్రబెల్లి మల్లికార్జున, వెంకటరెడ్డి, హరినాథ, ముల్లంగి గురవయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో ఎల్లప్పుడు ముందువుంటాం

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ జిల్లా రాయచోటి పట్టణ ప్రక్కన సంబేపల్లి మండలం దుద్యాల గ్రామము కి చెందిన రమనమ్మా అనే గర్భిణీ స్త్రీ రక్తము ప్రసవ సమయంలో పాప చనిపోగా రక్త కణాలు అవసరము గాక ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్‌ని సంప్రదించారు. అజయ్, ఫరీద్, రాజా, ముఖేష్, ఫయాజ్, నవాజ్,రెడ్డి బాబు,వెంకటేష్ ,మనోజ్ ,కోటేశ్వర్ అనే 11 మంది యువకులచే అత్యవసర పరిస్థితుల్లో రక్తదానము హెల్పింగ్ హాండ్స్ ఇండియా చైర్మన్ నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ చేయించినారు. నేషనల్ బ్లడ్ ప్రమోటర్ డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. రక్తకణాలు చేసిన ప్రతి వక్క రక్తదాతలకి కుటుంబ సభ్యులు హృదయ పౌరవక ధన్య వాధాలు తెలియజేసారు.

పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించండి

విశాలాంధ్ర- లక్కిరెడ్డిపల్లి : పిల్లల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని మండల విద్యాధికారి చక్రీ నాయక్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పాలెం గొల్లపల్లెలో మామిరెడ్డిగారి పల్లె, చిన్న పోతుల పల్లె, ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల హాజరు పట్టిక మధ్యాహ్న భోజన పథకం బిల్లులను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పిల్లలకు నైతిక విలువలను విద్యా ప్రమాణాలను పెంపొందించాలన్నారు. ఉపాధ్యాయులను సమయపాలన పాటించి సకాలంలో ఫేస్ యాప్ చేసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజనంలో ఎలాంటి రాజీలు పడకుండా మెనూ ప్రకారం పిల్లలకు వడ్డించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్షణ వ్యవస్థను కాపాడుకోవాలి

విశాలాంధ్ర- నందలూరు :: మండలంలోని విస్డం స్కూల్ నందు మీ ఆరోగ్యం మీ భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని స్కూల్ కరెస్పాండెంట్ ఒలిమి రాధా ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు డాక్టర్ సిద్ధి లింగ, డాక్టర్ భరత్‌లు హాజరై పిల్లలకు ఆరోగ్య విషయంలో తగు సూచనలు యివ్వడం జరిగింది. అన్ని కాలాల్లో లభించే పండ్లు, కూరగాయలను తినడం వల్ల శరీ రంలో రక్షణ వ్యవస్థ చురుగ్గా మెరుగుపడుతుందని తెలిపారు. జంక్ ఫుడ్‌ని తినడం వల్ల వచ్చే నష్టాలను విద్యార్థులకు, తల్లిదండ్రులకు చెప్పడం జరి గింది. తల్లిదండ్రులకు వారి పిల్లలకు పోషకాలు లభించే విధంగా ఆహా రాన్ని యివ్వాలని సూచించడం జరిగింది. దంత వైద్యులు డాక్టర్ భరత్ మా ట్లాడుతూ పిల్లల దంతరక్షణ కోసం భోజనం చేసిన తర్వాత నీళ్ళతో నోటిని పుక్కిలించడం, ఉదయం, రాత్రి బ్రష్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు చోక్కరాజు రవీంద్రరాజు, సుధాకర్, పాల్గొన్నారు.

బియ్యం పంపిణీకి సర్వర్ సమస్యలు
తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఎండియూలు నిరసన

విశాలాంధ్ర-పీలేరు:-బియ్యం పంపిణీకి సర్వర్ సమస్యగా మారడంతో ఎండిఓ ఆపరేటర్లు తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అక్టోబర్ నెల తొమ్మిదిలో రోజుల గడుస్తున్న మండలంలో ఎక్కడ కూడా బియ్యం పంపిణీ సక్రమంగా చేయకపోవడంతో ప్రజల నుండి రేషన్ డీలర్లకు ఎండిఓ ఆపరేటర్లకు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. ఎండిఓ ఆపరేటర్లు బియ్యం పంపిణీకి గ్రామాల్లోకి వెళ్తే సర్వర్ సమస్యతో సక్రమంగా పంపిణీ చేయడం లేదు. ఒక గ్రామంలో మూడు రోజులు సమయం పడుతుండడంతో కార్డుదారులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. దీంతో ఎండిఓ ఆపరేటర్లు బియ్యం బండితో తాసిల్దార్ కార్యాలయం గేటులో అడ్డంపెట్టి సర్వర్ సమస్యల పరిష్కరించాలంటూ తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తాసిల్దార్ భాగ్యలతకు వినతిపత్రం సమ ర్పించారు. దీంతో ఆమె సర్వర్ సమస్య ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎండియుల యూనియన్ నాయకుడు మదార్ మాట్లాడుతూ సక్రమంగా రాకపోవడంతో ఎక్కడ బియ్యం పంపిణీ చేయలేక పోయామని, లబ్దిదారులతో పాటు మేము కూడా ఇబ్బంది ఎదుర్కొంటున్నామని సంబంధిత అధికారులు త్వరితగతిన సర్వర్ సమస్యను పరిష్కరించి కంపెనీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎండియూ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూలు ప్రశాంతం

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సాధికారత ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్వ్యూ ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం కలెక్టర్ కార్యాలయములో జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న జిల్లా కోఆర్డినేటర్ మరియు ప్రాజెక్ట్ సహాయకుల ఎంపిక ఇంటర్వ్యూలను కమిటీ సభ్యులు నిర్వహించారు. రాయచోటి, చిట్వేల్, కోడూరు, టి.సుండుపల్లి, పీలేరు, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, బి.కొత్తకోట లోని ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట పరిదిలో ఖాళీగా ఉన్న బ్లాక్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నియామకాల భర్తీ కొరకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇంట ర్వ్యూలు పూర్తి చేసినట్లు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, సాధికారత అధికారిణి ధనలక్ష్మి తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో సెలక్షన్ కమిటీ మెంబర్లు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమశాఖ, సాధికారత అధికారిణి యం.ధనలక్ష్మి, జిల్లా న్యూక్లేస్ మెడికల్ అధికారి డాక్టర్ జి.విష్ణు వర్ధన్, డి ఆర్ డి ఏ పి డి సత్యనారాయణలు ఇంటర్వ్యూలు నిర్వహించిన వారిలో ఉన్నారు.

బిఎస్పి ఆధ్వర్యంలో కాన్షీరామ్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర -మదనపల్లి: బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ గారి 17 వర్ధంతి సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ మదనపల్లి కార్యాలయంలో బీఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ నాయకత్వంలో మాన్యశ్రీ కాన్షీరామ్ ఘనంగా నివాళులు అర్పించడం. ఈ సందర్భంగా బందెల గౌతమ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చనిపోయిన తర్వాత అంబేద్కర్ అనుచరులు చాలామంది అంబేద్కర్ సిద్ధాంతాన్ని నమ్ముకుంటే నీలి జెండాను నమ్ముకుంటే మనం ఇక్కడ రాజకీయ నాయకులుగా అవ్వలేమని అనేక పార్టీలైనటువంటి కాంగ్రెస్ లాంటి పార్టీలకు వలస వెళుతున్న నేపథ్యంలో కాన్షీరామ్, అంబేద్కర్ సిద్ధాంతమే ఈ దేశానికి శరణ్యం అంబేద్కర్ సిద్ధాంతం తోనే ఈ దేశంలో బలహీన వర్గాలకు బహుజన వర్గాలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని బహుజన సమాజ్ పార్టీని ఏర్పాటు చేసి నీలి జెండా ఏనుగు గుర్తుని ఈ దేశంలో అంబేద్కర్ సిద్ధాంతాన్ని ఒక డైనమైట్ లాగా తయారుచేసి ప్రజలకు ఒక ప్లాట్ ఫార్మ్ ఏర్పాటు చేసినటువంటి మహనీయుడు కాన్షీరామ్ గారని తెలియజేశారు కాన్షీరామ్ గారు ఈ దేశంలో ఉన్న రాజకీయాలకు కొత్త అర్థాలు చెపుతూ సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పాటు చేయడంలో గాని ఎంతోమంది బడుగు బలహీన వర్గాలను పేదలను అట్టడుగు వర్గాలను ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మినిస్టర్ గా తయారుచేసి బెహెన్ కుమారి మాయావతి గారు నాలుగు సార్లు ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడానికి ఆద్యులు అని తెలియజేశారు కాన్షీరామ్ గారి వలన ఈరోజు దేశంలో బహుజన సమాజ్ పార్టీ నేతృత్వంలో ఏనుగు గుర్తు దేశవ్యాప్తంగా ఉన్న బడుగు బలహీన వర్గాలకు పేద వర్గాలకు ఒక అండ దండగా ఉంది అని కొనియాడారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతానికి అసలు వారసుడు ఈ భారత దేశంలో కాన్షీరామ్ గారే అని తెలియజేశారు కాన్షీరామ్ గారిని వారి ఆలోచన విధానాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కాన్షీరామ్ గురించి పుస్తకాలు ద్వారా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మదనపల్లి అధ్యక్షులు రమణ బీఎస్పీ జిల్లా ఇన్చార్జి బాలాజీ బీఎస్పీ సీనియర్ నాయకులు గంగాధర్ శ్రీనాథ్ శివ అనిల్ లక్ష్మీపతి ప్రసాద్ బిల్లా మని మోషే తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ టెక్నాలజీ కోర్సుతో మెరుగైన ఉపాధి అవకాశాలు

-జేఎన్టీయూ ప్రిన్సిపల్ విశాలి

విశాలాంధ్ర-పీలేరు: ఫుడ్ టెక్నాలజీ కోర్సుతో విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి ఇంజనీరింగ్ కాలేజ్ కలికిరి ప్రిన్సిపాల్ విశాలి తెలిపారు. జెఎన్టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ - కలికిరిలో ఫుడ్ టెక్నాలజీ విభాగం 2018 లో స్థాపించబడింది. బీటెక్ ఫుడ్ టెక్నాలజీలో ఉన్నతమైన అవకాశాలు ఉన్నాయని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్. విశాలి, మరియు ఫుడ్ టెక్నాలజీ విభాగధిపతి డాక్టర్ ఎస్. విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫుడ టెక్నాలజీ కోర్సులో చేరేందుకు ఇంటర్ మీడియట్ లో ఎంపీసీ , బై .పి.సి విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఇ.ఏ.పి సెట్ రాసిన విద్యార్థులు ఎంపీసీ అయితే ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ ద్వారా, బై .పి.సి అయితే ఫార్మసీ కౌన్సిలింగ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఇప్పటికే ఎంపీసీ కౌన్సిలింగ్ పూర్తి కాగా బి ఐ పి సి కౌన్సిలింగ్ త్వరలో మొదలు కానుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు, వినియోగించుకోవాలని కోరారు. జేఎన్టీయూఏ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ - ఫుడ్ టెక్నాలజీ విభాగంలో మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ సహాయంతో ఫుడ్ టెస్టింగ్ ల్యాబులు స్థాపించారని, ఈ ల్యాబ్ ద్వారా పరిసర ప్రాంతాల్లో ఉన్న ఫుడ్ ఇండస్ట్రీస్ లో తయారు చేసే ఆహార పదార్థాల నాణ్యతను ఇక్కడ పరిశీలించవచ్చునని, ఇప్పటికే ఎన్నో పరికరాలను కొనుగోలు చేశారని ఇందులో హెచ్.పి. ఎల్.సి, జి.సి, ఆర్.టి.పి.సి.ఆర్, మొదలైన ఆధునిక పరికరాలు ల్యాబ్ నందు అందుబాటులో కలవని తెలిపారు. ఇటువంటి అరుదైన పరికరాలు ప్రతిష్టాత్మకమైన ఐఐటి , ఎన్ ఐ టి కళాశాలలో మాత్రమే వుంటాయని ఫుడ్ టెక్నాలజీ కోర్సు అభ్యసించిన వారికి ఆహార అనుబంధ రంగాలలో అపార అవకాశాలున్నాయని వీటిలో ఫుడ్ ప్రాసెస్ ఇంజనీర్, క్వాలిటీ కంట్రోల్ అనలిస్ట్, ఫుడ్ సైంటిస్ట్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కెమిస్ట్, ఫుడ్ మైక్రోబయాలజిస్ట్, ఫుడ్, సేఫ్టీ ఇన్స్పెక్టర్, డైటీషియన్/ న్యూట్రిషనిస్ట్, ప్రభుత్వ ప్రైవేట్ రంగ ఉద్యోగాలు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఫుడ్ టెక్నాలజిస్టులకు డిమాండ్ పెరుగుతోందని ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ), బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్), డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ కోఆపరేషన్ వంటి ప్రభుత్వ సంస్థలు అద్భుతమైన ఉద్యోగావకాశాలను అందిస్తున్నాయని, ఫుడ్ ప్రాసెసర్లు, మరియు ఫుడ్ ప్యాకేజింగ్ కంపెనీలలో ప్రైవేట్ రంగ పాత్రలు. వైవిధ్యమైనవని తెలిపారు. మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని ఈ కోర్సులు చదివి ఉపాధ్యాయ అవకాశాలు కనిపించుకోవాలని విద్యార్థిని విద్యార్థులను కోరారు.

ఓపిఎస్ ను అమలు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సిపిఎస్ రద్దు చేసి అసెంబ్లీ టీవీలో ఆమోదించిన గ్యారెంటీ పెన్షన్స్ స్కీమ్ జిపిఎస్ ను కూలిడా వెనక్కు తీసుకుని ఓల్డ్ పెన్షన్స్ స్కీంను అమలు చేయాలని ఈరోజు బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) నాయకులు రాష్ట్ర ప్రచార కార్యదర్శిపల్లం రామచంద్ర జిల్లా అధ్యక్షుడు రాయచోటి రవి శంకర్ ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజాక్ ట్రెజరర్ గోపాల్ దాస్ రాజశేఖర్ లు అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఉద్యోగుల ఎలాంటి కాంట్రిబ్యూషన్ లేని ఓల్డ్ పెన్షన్ స్కీమ్ మాత్రమే మేము అంగీకరిస్తామని ఉద్యోగులు కాంట్రిబ్యూషన్ తో కూడిన సిపిఎస్ ని గాని జిపిఎస్ గాని అంగీకరించే ప్రసక్తి లేదని కావున మన ముఖ్యమంత్రి గారు ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను మాత్రమే అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారి ఈ సందర్భంగా తెలియజేశారు గౌరవ సుప్రీంకోర్టు కూడా ఉద్యోగ విరమణ తర్వాత జీవనభృతి కోసం పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపిన దరిమిలా ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుపరిచి జిపిఎస్ బిల్లును వెనక్కి తీసుకొని ఓ పి ఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికలలో హఎలాంటి హామీ ఇవ్వకుండానే చాలా రాష్ట్రాలు సిపిఎస్ ను రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరించాయని కానీ మేనిఫెస్టోలో ప్రకటించి ప్రతి ఎన్నికల సభలోను సిపిఎస్ రద్దు చేస్తామని పదే పదే చెప్పిన ముఖ్యమంత్రి గారు ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో బి టీ ఏ నాయకులు జిల్లా ఆడిటర్ పొగడతోట రవిశంకర్జిల్లా కార్యదర్శి మిద్దె చెన్ను గారి చిన్న చెంద్రాయుడు కల్లా రామాంజనేయులు జీవి రమణ నాగముని నాయక్ సతీష బాబు తదితరులు పాల్గొన్నారు

1వ డివిజన్ మోడమీద పల్లెలో పలువురు టిడిపిలో చేరిక



విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: కడప నగరంలోని 1వ డివిజన్ మోడమీద పల్లెలో సోమవారం తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ మాధవి రెడ్డిల సమక్షంలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కడప నగరం కృష్ణ సర్కిల్ నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీతో డబ్బులతో వాసనంచారాలు పెద్ద ఎత్తున మోడ మీద పల్లికి చేరుకొని ఆ గ్రామంలో పలు కుటుంబాలు టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎంతోమంది ఇబ్బంది పడ్డారని ఇబ్బంది పడిన వారికి అండగా ఉంటానని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలు ప్రతిపక్షాలు ఏం మాట్లాడినా కేసులు బనాయిస్తున్నారని తెలిపారు.మీరందరూ నాపై నమ్మకం ఉంచి నా వెంట నడవడానికి మా పార్టీలో చేరినందుకు మీకు ఎటువంటి సమస్యలు వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కర్నాటి సురేష్ రెడ్డి, మద్దిక రఘురామిరెడ్డి, కన్న సురేంద్ర రెడ్డి, దేవగుడి ఆనంద్, తప్పెట లక్ష్మీకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, నాయకులు నగర అధ్యక్షులు సాన్నపురెడ్డి శివకొండారెడ్డి, రవి శంకర్ రెడ్డి, జిలాని, 22 డివిజన్ ఇంచార్జ్ శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి, బిట్ట శ్రీధర్, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---- వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ----

పనిభారం తగ్గించి వారి ప్రాణాలను కాపాడాలి

ఖాలీగా ఉన్న అన్ని రంగాల ఉద్యోగాలను భర్తీ పూర్తిచేయాలి : ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

విశాలాంధ్ర -మదనపల్లి: రాష్ట్ర ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు పనిభారం తగ్గించి, ఆన్ లైన్ యాపులు తగ్గించాలని శ్రీ శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడీలకు ఎఫ్ ఆర్ ఎస్ ను తక్షణమే రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్ధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం మదనపల్లి ఎస్టియు టివి రెడ్డి భవన్‌లో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో మరియు గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు సచివాలయం హెల్త్ సెక్రెటరీస్ ఆశా కార్యకర్తలు పనిభారం ఎక్కువ అయి పోయి అనారోగ్యంతో చనిపోతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహావ వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. జగనన్న సురక్ష ఇతర పథకాల పేరుతో సచివాలయ హెల్త్ సెక్రటరీలు ఆశా కార్యకర్తల ఉసురు రాష్ట్ర ప్రభుత్వం పోసుకుంటున్నదని విమర్శించారు మహిళా ఉద్యోగులకు పని వారం తగ్గించాలని ఆన్లైన్ యాపులు తగ్గించి మహిళా ఉద్యోగులను పని భారం నుంచి ఉపశయనం కల్పించాలని ఆందోళనలో చేపడుతున్న ప్రభుత్వం అధికారులు ముందుగా వ్యవహరించడం వలన మహిళా ఉద్యోగులు పని ఒత్తిడితో మానసిక శోభకో అనారోగ్యం పాలైపోయి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఎంతో కొంత డబ్బులు చనిపోయిన మహిళా కుటుంబ సభ్యులకు అందజేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని ఆన్ లైన్ యాపులు తగ్గించి హెల్త్ సెక్రెటరీలకు ఆశా కార్యకర్తలకు పనిభారం తగ్గించాలని ఆలోచన లేకుండా పోతున్నదని విమర్శించారు.ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న తమ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వివిధ రకాల ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు ప్రధానమైన పాత్ర పోషిస్తున్నారని అటువంటి మహిళా ఉద్యోగుల పట్ల వారే సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని ఆయన ఆరోపించారు. జగనన్న సురక్ష ఇతర జగనన్న పథకాల పేరుతో జగనన్న పేరు ప్రచారం తప్ప ప్రజలకు ఒరిగేదేమీ లేదని పథకాల పేరుతో మహిళా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేయటం మానుకోవాలని మహిళా ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల సంఖ్యను పెంచాలని ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న వివిధ రకాల ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయాలని ప్రస్తుతం పని చేస్తున్న మహిళ ఉద్యోగులకు పని భారం తగ్గించాలని కోరారు. గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీలకు ఆన్లైన్ యాపులు తగ్గించి రోజుకు మూడుసార్లు తంబు వేసే విధానాన్ని రద్దు చేయాలని కోరారు . సచివాలయ హెల్త్ సెక్రటరీలు ఆశా కార్యకర్తల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించాలని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. శ్రీ శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న అంగన్వాడి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పిన ప్రకారం తెలంగాణ ప్రభుత్వం కన్నా అదనంగా వేతనాలు పెంచి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకోవాలని అంగన్వాడీలకు ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లీలావతి, శంకరమ్మ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్, వేణు గోపాల్ రెడ్డి, సలీం భాష,ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ సహాయ కార్యదర్శి ముభారక్, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, ఉపాధ్యక్షుడు వాసు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తును తాకట్టు పెడుతున్న జగన్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును కేంద్రం వద్ద ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తాకట్టు పెడుతున్నారని మాజీ శాసనసభ్యులు టిడిపి ఇన్చార్జ్ ఆర్ రమేష్ కుమార్ రెడ్డి గారు అన్నారు సోమవారము స్థానిక పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలు 31 వ రోజుకు చేరుకున్నాయి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసు నుంచి బయటపడేందుకు రాష్ట్రాన్ని అంధకారం లేకుండా చేస్తున్నారన్నారు. కేంద్రము కృష్ణా జలాల మీద గెజిట్ విడుదల చేస్తే జగన్మోహన్ రెడ్డి నోరు ఎత్తడం లేదన్నారు మరోవైపు రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఊసే లేదన్నారు విభజన హామీలను తుంగలో తొక్కి వివేకానంద కేసు నుంచి బయటపడేందుకు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు అంతేకాక తెలంగాణలో ఎన్నికల నగారా మోగుతున్న సమయం ఆసన్నం కావడంతో బిజెపి నీటి పంపకాన్ని ముందుకు తీసుకొచ్చిందన్నారు మహారాష్ట్ర కర్ణాటక తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ల మధ్య కృష్ణా జలాల పంపకం జరిగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే అది చంద్రబాబు నాయుడు గారితోనే సాధ్యమని కావున వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం చారిత్రక అవసరమని ఆయన పేర్కొన్నారు. రాయచోటి నియోజక వర్గంలో ని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బాబు గారితో మేము సైతం అని బెలూన్ ల ను చూపుతూ నిరసన తెలియజేశారు, అంతేకాక ఈ కార్య క్రమంలో గాజుల ఖాదర్ బాషా , మల్లు నరసారెడ్డి ,విష్ణు వర్ధన్ రెడ్డి ,చిన్నరెడ్డెయ్య ,గోపీనాథ్ రెడ్డి ,సుబ్బరాజు యాదవ్ సహదేవ రెడ్డి, రమేష్ బాబు, శ్రీనివాసులు, రాజు ,సుబ్బరాయుడు , రామకృష్ణ గౌడ్ ,అమావాస్య రెడ్డయ్య ,భాస్కర్ రాజు, నాగేంద్రారెడ్డి ,సయ్యద్ పీర్, రియాజ్ ,చిన్న వెంకటయ్య, వెంకటేష్, వాసుదేవ రెడ్డి, భాస్కర్ ,నీలకంఠారెడ్డి,వెంకటరమణ పొసల, అన్నయ్య, ప్రసాద్, నరహరి, ప్రభాకర్, వీర నాగిరెడ్డి,మల్లికార్జున పోసల దర్బార్ పోసాల ,బాలాంజినేయులు ,శివ ,ప్రసాద్ ,తుమ్మల ఓబులేసు జయరామి రెడ్డి ,నాగార్జున రెడ్డి ,హరి ,భాస్కర్ రెడ్డి , చంద్రమౌళి ,రమణయ్య, సత్యనారాయణ ,బ్యాంకు సుధాకర్, అమావాస్య రెడ్డయ్య కాలేశా, శివారెడ్డి, వెంకటరమణ, మా భాష ,కిరణ్, సల్మాన్, అశోక్, దుర్గా, ముబారక్ , అబ్బాస్, మంచూర్ ,చలపతి, వేణుగోపాల్ ,నరసింహులు, భాష, హాజీ ,జుబేద్ , అజంతుల్లా మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ,అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్మశాన వాటికి వెళ్లే దారినక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి: సిపిఐ

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిద్ధిగాల్ల శ్రీనివాసులు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మదనపల్లె నియోజకవర్గం నిమ్మనపల్లె మండల రెడ్డివారిపల్లె గ్రామ పరిధిలోని పిట్టవాండ్లపల్లి చెందిన ప్రజలు సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట మా ఊరి దారిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు అనంతరం జాయింట్ కలెక్టర్ వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సిద్ధిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ సర్వేనెంబర్ 1178 79 లో మినహాయింపు దారి ఉన్న ఈ మధ్యకాలంలో కొంతమంది పలుకుబడి కలిగిన వ్యక్తులు దారిని ఆక్రమించుకొని ఒకవైపు గుడి మరోవైపు కల్యాణ మండపం కట్టి దారి పూర్తిగా కబ్జా చేశారు ఈ దారి సమస్యపై తాసిల్దార్ ఆర్డీవో గారికి అనేకసార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని కావున దారిన ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని మినహాయింపు రోడ్డు యధాతథంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర , ప్రజలు, రాంబాబు, మునిరెడ్డి ,ఈశ్వర్ రెడ్డి, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం ఆంధ్రప్రదేశ్ స్టెప్ విభాగపు ఆధ్వర్యంలో మానసిక అనారోగ్యం మరియు దుష్ప్రభావాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా కడప రిమ్స్ హాస్పిటల్ ప్రొఫెసర్ డాక్టర్. ఆర్. వెంకట రాముడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిప్రెషన్ ఒక సుడిగుండం లాంటిదని ,దీనికి ఆడ మగ, చిన్న పెద్ద ,పేద గొప్ప ఉండదని దేశంలో 5% మంది డిప్రెషన్ బాధితులని తెలియజేశారు. డిప్రెషన్ రుగ్మత పెరగడానికి ఉరుకులు పరుగులెత్తే జీవనశైలి ,ఉమ్మడి కుటుంబాలు కరువవడం, అనుబంధాలు బలహీనపడటం, పోటీ తత్వం పెరగడం, సెల్ ఫోన్లు కంప్యూటర్లు వాడకం పెరిగి ముఖాముఖి సంభాషణలు తగ్గి పోవడం ,స్వీయ స్వేచ్ఛ, సమస్య ఎదురైనప్పుడు పరిష్కరించుకునే మెలుకువలు తక్కువైనప్పుడు మానసిక అనారోగ్యానికి గురై వివిధ రకాల మత్తుపదార్థాలకు బానిసై ఆత్మహత్యకు దారితీస్తాయని తెలియజేశారు. మనిషి మెదడులోని న్యూరో కెమికల్స్ విడుదలలో హెచ్చుతగ్గులకు గురైనప్పుడు మానసిక ఆందోళనకు గురవుతున్నారని తెలియజేశారు. శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ డిప్రెషన్ ప్రధాన లక్ష్యం భవిష్యత్తు మీద ఆశలోపించడం, ఒక ఖాళీతనం ఏర్పడడం, దేని మీద ఆసక్తి లేకపోవడం ,ఒంటరిగా గడపడం వంటి సమస్యలు ఎదురైనప్పుడు మానసిక వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ ,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాలో..

రేసుగుర్రాలు చూపు సర్వేల వైపు.!

చంద్రబాబు అరెస్టుతో మారుతున్న రాజకీయ సమీకరణాలు

టిడిపి, జనసేన నేతల్లో ఫుల్ జోష్ - సామాజిక మధ్యమాలలో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర -రాజంపేట: 2024 అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఉమ్మడి కడప జిల్లాలో రాజకీయ వేడి రాజుకుంది. వ్యూహ ప్రతి వ్యూహాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు నువ్వా.. నేనా అన్న రీతిలో పోటీ పడుతున్నాయి. టికెట్ ఆశావహులు సర్వేల్లో లీనమయ్యారు. కొత్త పుంతలు రాజకీయాలకు తెర లేపుతున్నారు. ఆ కోవలోనే ప్రత్యర్థుల గెలుపు అవకాశాలను బేరీజు వేస్తున్నారు. బలబలాలపై సర్వేలు చేయిస్తున్నారు. జనం నాడి తెలుసు కుంటున్నారు. సొంత సర్వే ఫలితాలు కంటే, ప్రత్యర్థుల సర్వే ఫలితాలపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రస్తుతం ఇదే హాట్ టాపిక్ గా మారింది. అసెంబ్లీ ఎన్నికలంటే అషామాషి వ్యవహారం కాదు. ఎమ్మెల్యేగా గెలవాలంటే ఎత్తులు, జిత్తులు వేయాలి. వ్యూహాలు పన్నాలి. ప్రణాళికలు రచించాలి. ప్రత్యర్థుల అడుగులు పసిగట్టాలి. వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి. అప్పుడే గెలుపు గీతను దాటగలం.ఒక్క మాటలో చెప్పాలంటే సామ, వేద, దాన, దండోపాయాలను ప్రయోగించాలి. చాణక్య నీతిని ప్రదర్శించాలి. కాదు కూడదంటే ఓటమి తప్పదు. రాజకీయ నాయకులకు ఇది బాగా తెలుసు. అందుకే ఎన్నికలను ఆషామాషీగా తీసుకోరు. గెలిచేందుకు సర్వశక్తులు ఒడ్డుతారు. టికెట్ సంపాదించుకునే దగ్గరి నుంచి, విజయతీరాలకు చేరేవరకు అలుపెరుగని పోరాటం చేస్తారు. అందులో భాగంగా చేరికలు, సర్వేలు, గుడుపుటానీలు, మందు, విందు పార్టీలు ఉంటాయి. తమ ప్రణాళికలపై ఎంత దృష్టి పెడతారో, ప్రత్యర్థుల అడుగులపై అంత నిఘా వేస్తారు. ప్రస్తుతం ప్రత్యర్థుల బలాలను అంచనా వేసే ట్రెండ్ జోరుగా నడుస్తోంది. ముఖ్యంగా జనంలో ప్రత్యర్థుల బలం తెలుసుకునే చర్యలు జరుగుతున్నాయి.

అందరిదీ అదే బాట: ఉమ్మడి జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో ముందస్తు ఎన్నికల వేడి రాజుకుంటున్న విషయం తెలిసిందే. అధికార, ప్రతిపక్షాల ప్రధాన పార్టీల టికెట్ల కోసం నాయకులు పోటీ పడుతున్నారు. గెలుపు అవకాశాలను అంచనా వేసుకుంటున్నారు. ఇందుకు సర్వే ఏజెన్సీలను సంప్రదిస్తున్నారు. తమ గెలుపు అవకాశాలతో పాటు, ప్రత్యర్థులపై సర్వే చేయిస్తున్నారు. అన్ని పార్టీల్లోనూ ఇదే ట్రెండ్ కొనసాగుతోంది.అన్ని నియోజకవర్గాలు సర్వేమయం అవుతున్నాయి. అందులో భాగంగానే రాజంపేట నియోజకవర్గంలో ఈ సందడి మరింత ఎక్కువగా కనిపిస్తోంది. అధికార పార్టీ, ప్రతిపక్ష పార్టీలు చేసిన సర్వేలలో ప్రజల మద్దతు తమకే అనుకూలంగా ఉందని సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం చేసుకుంటున్నారు. కానీ నియోజకవర్గంలో మాత్రం పరిస్థితులు భిన్నంగా కనిపిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

చంద్రబాబు అరెస్టుతో మారుతున్న రాజకీయ సమీకరణాలు: టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు స్కిల్ స్కాం కేసులో అరెస్ట్ కావడంతో రాజకీయ సమీకరణ మారుతున్నాయి. అన్నమయ్య జిల్లాలోని రాజంపేట, రైల్వే కోడూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారుతున్నాయని విశ్లేషకుల అభిప్రాయపడుతున్నారు. టిడిపి నాయకులు చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. దీంతో ప్రజల్లో కూడా చంద్రబాబు పట్ల సానుభూతి పెరుగుతున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీతో విసిగిపోయిన ప్రజలు రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.

టిడిపి జనసేన నేతల్లో ఫుల్ జోష్: రానున్న 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన కలిసి పోటీ చేయడం జరుగుతుందని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రకటించడంతో ఒక్కసారిగా టిడిపి జనసేన నేతల్లో ఫుల్ మొదలైంది. ప్రధానంగా రాజంపేట, రైల్వే కోడూరు, మదనపల్లి నియోజకవర్గాలలో జనసేన పార్టీకి భారీగా ఆదరణ పెరుగుతోంది. ఈ నియోజకవర్గాలలో అభ్యర్థులు ఎవరు బరిలో నిలిచిన గెలిచే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

ముస్లిం మైనార్టీ సొసైటీ ఆస్తులపై ఖాదర్ బాషా సమాధానం చెప్పాలి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: ముస్లిం మైనార్టీ సొసైటీ ఆస్తులను అమ్ముకొని సొంత ఖర్చులకు వాడుకున్న ఖాదర్ బాషా తయూబ్ పాలిటెక్నిక్ కళాశాల ప్రెసిడెంట్ అని చెప్పుకుంటూ సొసైటీ ఆస్తులను పక్కదారి మళ్లిస్తున్నాడని వీటన్నిటి పైన ఖాదర్ బాషా ముస్లిం మైనార్టీ సొసైటీ పెద్దలకు సమాధానం చెప్పాలని టిడిపి జిల్లా కార్యదర్శి షేక్ జమీల్, 31 వ డివిజన్ ఇంచార్జ్ షేక్ ఉస్మాన్ గని, టైం సొసైటీ ఇన్చార్జి ప్రెసిడెంట్ ఉస్మాన్ ఖాన్ లు అన్నారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖాదర్ బాషా పాలిటెక్నిక్ కళాశాల ప్రెసిడెంట్ అని చెప్పుకుంటూ వైసీపీ కార్యకర్తల వ్యవహరిస్తున్నాడని అన్నారు. ముస్లిం మైనార్టీ సొసైటీ సంస్థ అయిన టైప్ కళాశాల ప్రాపర్టీని 24 కోట్లకు అమ్మి, దానిలో 8 కోట్ల 30 లక్షలు సంతానికి వాడుకున్నాడని ఆరోపించారు. ముస్లిం కమ్యూనిటీ కోసం కష్టపడుతున్నానని చెప్పుకుంటూ ముస్లిం సొసైటీ ఆస్తులను దోచుకుంటున్నాడన్నారు. ఖాదర్ బాషా తో పాటు 19 మంది కమిటీ సభ్యులు వీరందరూ ముస్లిం సొసైటీ ఆస్తులపై సమాధానాలు చెప్పాలని వారు కోరారు. ముస్లిం సొసైటీ ఆస్తులను అమ్మడానికి ఎవరికీ అధికారం లేదని అన్నారు. కాబట్టి ఖాదర్ భాషా కమిటీ సభ్యులందరూ ముస్లిం సొసైటీ సభ్యులకు సమాజానికి సమాధానం చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ అబ్దుల్ రహీం, స్టీరింగ్ కమిటీ చైర్మన్ షేక్ నాసిర్ హుస్సేన్, ఫౌండర్ మెంబర్ ఎస్ ఆఫ్తాఫ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.